


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు 10

# సంచార జాతుల అభివృద్ధికి కృషి

## సంచారయుక్త జాతుల దినోత్సవ వేడుకలలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10: సంచార జాతుల అభివృద్ధికి కృషి చేస్తానని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సంచారయుక్త జాతుల దినోత్సవ వేడుకలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పొన్నం ప్రభాకర్ పాల్గొని మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ ,ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపాటి జైపాల్ , మాజీ ఐఏఎస్ చిరంజీవి ,

మిగతా 2లో

# సమస్యలు పరిష్కరించండి

## మెట్రో వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే వినతి



హయత్ నగర్, మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలపై ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి మెట్రో వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్, మన్సూరాబాద్, హయత్ నగర్ డివిజన్ల ప్రధానంగా ఎదుర్కొంటున్న ట్రంక్ లైన్స్ సమస్యల గురించి పలు కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో పలు సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని స్వాతి రెసిడెన్సీ వద్ద దాదాపు మూడు నెలల క్రితం ఆగిపోయిన ట్రంక్ లైన్స్ పనులు వెంటనే ప్రారంభం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన కమిషనర్ రెండు, మూడు రోజుల్లో కాంట్రాక్టర్ పనులు ప్రారంభం

మిగతా 2లో

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి
- శేరిలింగంపల్లి జోన్‌లో పారిశుద్ధ్య కార్యక్రమాల తనిఖీలో జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి...సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం శేరిలింగంపల్లి జోన్ పరిధి యూసుఫ్‌గూడ, ఎర్రగడ్డ, బోరబండ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తనిఖీ చేశారు.క్షేత్రస్థాయిలో చెత్త తొలగింపు, స్వీపింగ్, వ్యర్థాల నిర్వహణపై సానిటేషన్ అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావులతో సమీక్షించారు.స్థానికులతో కమిషనర్ మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ కమిషనర్ ప్రశ్నించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు జిహెచ్ఎంసీ సిబ్బందికి సహకారం అందించాలని కోరారు.క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా సాగేలా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జోనల్, సర్కిల్ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. సకాలంలో చెత్త సేకరణకు వెంటనే చేపడుతూ పరిశుభ్రత నెలకొనేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆర్ వి కర్ణన్ సూచించారు.

## పోరాటాల ద్వారానే

# బిసిలకు రాజ్యాధికారం

- ఎంపి ఆర్. కృష్ణయ్య
- బిసి లంతా ఏకతాటిపైకి రావాలి : అయితగోని రాఘవేంద్రగౌడ్
- దేశ వ్యాప్తంగా బిసిల ఉద్యమం : బిసియుఎఫ్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య
- బిసిలు సంఘటితం కావాలి : పల్లె రవికుమార్
- ఎల్బీనగర్‌లో ఘనంగా బిసి ఆత్మీయ సమ్మేళనం
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన బడుగులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిలంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యాధికారం సిద్దించడం ఖాయమని బిసి యునైటెడ్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయితగోని రాఘవేంద్రగౌడ్ అన్నారు. బిసి యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం ఎంఇ రెడ్డి గార్డెన్స్‌లో బిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిసి యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్,

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
11 సెప్టెంబర్ 2025

# ఐఎసిజి మల్టీమీడియా కళాశాల, జపాన్‌కు చెందిన క్యోటో సేకా విశ్వవిద్యాలయం మధ్య అవగాహన ఒప్పందం




సోమాజిగూడ /మేజర్ న్యూస్: ఐఎసిజి మల్టీమీడియా కళాశాల, జపాన్‌కు చెందిన క్యోటో సేకా విశ్వవిద్యాలయం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. హైదరాబాద్ టి-హబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎసిజి వ్యవస్థాపకుడు రామకృష్ణ పొలిన, క్యోటో సేకా ప్రతినిధి షిన్ మత్సుమురా సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా భారత్%-%జపాన్ విద్యార్థి, అధ్యాపకుల మార్పిడి, పరిశ్రమ%-%విద్యాసంస్థల అనుసంధానాలు, అవుట్‌సోర్సింగ్, అంతర్జాతీయ ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. తెలంగాణను ప్రపంచ స్థాయి మాంగా, అనిమే ప్రతిభా కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. శ్రీ రామకృష్ణ పొలిన: "ప్రస్తుత కాలం కృత్రిమ మేధ, వాస్తవిక, విస్తృత వాస్తవికత యుగం. భారత సాంస్కృతిక సంపద అంతులేని కంటెంట్ అవకాశాలను ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలతో భారత్ గ్లోబల్ కంటెంట్ కేంద్రంగా అవతరిస్తుంది." ఈ సందర్భంగా "ప్లైన్‌ప్రీ ఇంటర్‌మీడియట్ ఇన్ కంప్యూటర్ గ్రాఫిక్స్ %అ% అనిమేషన్" ను ప్రారంభించారు. కళ, కథ చెబుట, సృజనాత్మకతపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఇది ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది. ఐఎసిజి ప్రిన్సిపాల్ డా. సురేష్ మదిరాజు మాట్లాడుతూ: "హైదరాబాద్ ఐటీ వాతావరణం, సృజనాత్మక రంగాల వృద్ధి కారణంగా తెలంగాణ త్వరలో ప్రపంచ మాంగా, అనిమే ప్రతిభకు ప్రధాన కేంద్రంగా మారుతుందన్నారు.

# సంచార జాతుల అభివృద్ధికి కృషి

**మొదటి పేజీ తరువాయి :** బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంచి తరాన్ని నిర్మించడానికి విద్య కి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సంచార జాతులకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. సంచార జాతి బిడ్డలకు మంచి చదువులు నైపుణ్యాలు అందించాలని పేర్కొన్నారు. సంచార జాతుల్లో ఉన్నత స్థాయిలో ఉన్నవారు ఇతరులకు సహకారం అందించి ప్రోత్సహించాలని సూచించారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేశామన్నారు. రిజర్వేషన్లు పెరిగినప్పుడే భవిష్యత్ లో న్యాయం జరుగుతుందన్నారు. 400 కోట్ల రూపాయలు సంచార జాతుల అభివృద్ధికి ప్రకటించి ఇప్పటికే 100 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. 100 మంది ఎంబీసీ నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. సంచార జాతులకు ఇళ్ల నిర్మాణాలు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. సంచార జాతుల పై సర్వే జరుగుతుందని, సర్వే ద్వారా వాస్తవ పరిస్థితులను వెల్లడిస్తామన్నారు. కుల వృత్తులు మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంచార జాతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. ఉన్నత చదువులు చదివినప్పుడే ఆర్థికంగా, రాజకీయంగా రాణిస్తారన్నారు. సంచార జాతుల విముక్తి దినోత్సవం భవిష్యత్ లో మరింత ఘనంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే బిసిలకు రాజ్యాధికారం



**మొదటి పేజీ తరువాయి :** ఓయు జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు రాజారామ్ యాదవ్, టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకులు పుటం పురుషోత్తమరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయితగోని రాఘవేందర్‌గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు పాలకులు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను మోసం చేస్తూనే వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 శాతంగా ఉన్న బిసిలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగుతున్నా కూడా పాలకులు వారి ప్రయత్నాలకు కళ్లెం వస్తున్నారని ఆరోపించారు. బిసిలకు రాజ్యాధికారం దిశగా బిసియునైటెడ్ ఫ్రంట్ అడుగులు వేస్తుందని త్వరలోనే రాజ్యాధికారం సాధించుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాధికారం కోసం రామకృష్ణయ్య పోరాటం హర్షణీయం : ఆర్. కృష్ణయ్య

బిసిలకు జరుగుతున్న అన్యాయాలపై గతకొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న బిసి యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య సేవలు ఎనలేనివని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కొనియాడారు. రాజ్యాధికారం సాధించాలంటే బిసిలంతా ఏకతాటి పైకి వచ్చి పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిసి యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన అయితగోని రాఘవేంద్రగౌడ్ యువకుడని, ఆయనకు పోరాటం చేసే ఓపిక, సత్తా ఉందని ప్రశంసించారు.

**బిసియుఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో పోరాటాలు : పాలూరి రామకృష్ణయ్య..** బిసి యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఇప్పటికే అనేక పోరాటాలు చేయడం జరిగిందని బిసి యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య అన్నారు. బిసి యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రాఘవేంద్రగౌడ్‌కు అప్పజెప్పడం జరిగిందని, బిసిలకు రాజ్యాధికారం వచ్చే వరకు తమ పోరాటాలు ఆగవన్నారు సభను పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతల్‌కుంట చెక్ పోస్టులో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించిన అనంతరం బిసి లంతా ఎల్బీనగర్ చౌరస్తా నుంచి సభ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి యునైటెడ్ ఫ్రంట్ జాతీయ కోశాధికారి పాలూరి లక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు కె. యాదవ్, కోశాధికారి డాక్టర్ కాసోజు విద్యారాణి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాపార్తి కుమార్, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోర శ్యాంసుందర్‌గౌడ్, బిసి సంఘాల నాయకులు బొంగు వెంకటేష్‌గౌడ్, బైరు శేఖర్, సత్యనారాయణ, అంజయ్యగౌడ్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించండి



**మొదటి పేజీ తరువాయి :** చేయకపోతే బ్లాక్ లిస్టులో పెట్టి షార్ట్ టెండర్ వేయించి 15 రోజుల్లో పనులు ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీప్రియ కాలనీ, దుర్గ నగర్, వెంకటేశ్వరకాలనీ, పీఅండ్ టీ.కాలనీ, రాజేశ్వరి కాలనీ, మైత్రి విల్లాస్ తదితర కాలనీలకు ట్రంక్ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని కొన్ని కాలనీలు మరియు శివారు ప్రాంతాల్లో ఇండ్లు పెరిగి మంచినీరు సరిపోవడం లేదని కావున మంచినీరు తక్కువగా వస్తున్న ప్రాంతాల్లో మంచినీటి సదుపాయాలు కల్పించాలని కోరారు. దీనిపై మెట్రో వాటర్ వర్క్స్ ఎం.డి సానుకూలంగా స్పందించి, అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎండికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకులు జక్కిడి రఘు వీర్ రెడ్డి, ఆయా కాలనీల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తి దాయకం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

చందానగర్,మేజర్ న్యూస్ : చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా శివాజీ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. చిట్యాల చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని, భూస్వామ్య పెత్తందారుల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ఘనత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, రాములు, పర్వ రాములు, ప్రతాప్, భీమేష్, హనుమంతు, తెలంగాణ ఈశ్వర రజక సంక్షేమ సంఘం (చందానగర్ శివాజీ నగర్) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహా యోధురాలు చాకలి ఐలమ్మ



కొండాపూర్ ,మేజర్ న్యూస్ : తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం శేరిలింగంపల్లి డెవలప్మెంట్ కమిటీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కొంగరి కృష్ణ,జగదీష్ లు మాట్లాడుతూ.. నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహా యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. ఆనాటి భూస్వామ్య వ్యవస్థ, కట్టుబాట్లు, సామాజిక పరిస్థితుల పై స్పందించిన ఆమె పెత్తందారీ వ్యవస్థ పై పోరాటానికి నాంది పలికి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. వెనుకబడిన సమాజానికి వెలుగు రేఖ, చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విలేజ్ డెవలప్మెంట్ నాయకులు దేవులపల్లి శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, బాలేష్, డి సాయి, బస్తీ ఆసుపత్రి డాక్టర్ మీనా ,యుటిఎఫ్ నాయకులు జగన్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాణిక్యం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
OS NO 3598 OF 2025
BETWEEN:
GOSHA NAVANEETHA AND OTHERS ...PLAINTIFF
AND
THE TAHSILDHAR AND ALL CONCERNED ... DEFENDANT
NOTICE
Please take notice that the plaintiffs namely 1) Smt Gosha Navaneetha W\o late Gosha Raj kumar. 2) Gosha Shreemanth S\o late Gosha Raj kumar 3) Gosha Manasa Vardhaki D/o late Gosha Raj kumar all are R/o H no 18-3-3/6, Maniknagar, Chatrinaka, Hyderabad filed the above suit for declaration of Legal heirs of deceased late Gosha Raj kumar and the above suit is posted for the appearance of the defendant and all concerned parties to defendant and all concerned parties to 25-9-25 for filling of their objection or claims if any in the above suit may appear with relevant documents before the above Hon'ble Court. Failing which the Hon'ble court will decide the above matter in accordance with law.
Hence this notice
// BY ORDER OF THE COURT//
Sd/- K ANITHA
R VARA LAXMI
Advocates
H no- 18-3-3/6, Maniknagar
Chatrinaka, Hyderabad -53
Ph No 97009-42048

# ఆరోగ్యకర భోజనానికి 'సంప్రద' చిరునామా - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**- గచ్చిబౌలిలో 'సంప్రద మల్టీక్యూజిన్ రెస్టారెంట్' ప్రారంభం**





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆరోగ్యకర భోజనానికి 'సంప్రద' చిరునామాగా నిలుస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. గచ్చిబౌలిలోని వినాయక నగర్లో ఏర్పాటు చేసిన 'సంప్రద మల్టీక్యూజిన్ రెస్టారెంట్'ను చేవెళ్ళ లోక్‌సభ సభ్యుడు కొండా విశ్వేశ్వర రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తిరుపతిలో ప్రారంభమైన ఈ సంప్రద ప్రయాణం.. ఇప్పుడు అనేక నగరాల్లో శాఖలతో విస్తరించిందన్నారు. హైదరాబాద్‌లో ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రుచికరమైన శాకాహార, మాంసాహార వంటకాలకు ఎంతో పేరు పొందిందన్నారు. నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో కూడా మంచి పేరు సంపాదించిందన్నారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ రుచికరమైన, పోషకాహార భోజనాన్ని అందిస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా చేవెళ్ళ లోక్‌సభ సభ్యుడు కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న యువత బర్గర్లు, పిజ్జాలు వంటి ఫాస్ట్‌ఫుడ్స్‌ను ఆస్వాదిస్తున్నారన్నారు. నెమ్మదిగా శరీరానికి హాని చేసే పదార్థాలు ఇవన్నారు. అందుకే మన సంప్రదాయ రుచుల ఆధారంగా.. ఆరోగ్యానికి మేలు చేసే ఆహార ఎంపికలు రావడం ఎంతో స్వాగతించదగిన విషయం అన్నారు. ఈ రెస్టారెంట్ ఆహారాన్ని రుచి చూశానన్నారు. నిజంగా ఎంతో రుచిగా ఉన్నాయన్నారు. ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో పిజ్జాలు, బర్గర్లు మానేశానన్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకుంటున్నానని చెప్పారు. ఆహారపు అలవాట్లు మార్చుకున్నానని తెలిపారు.

ఈ సందర్భంగా సంప్రద మల్టీక్యూజిన్ రెస్టారెంట్ డైరెక్టర్ నాగ భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి, ఇతర ప్రాంతాల్లో మా వంటకాల రుచితో ప్రజల హృదయాలను గెలుచుకున్నామని చెప్పారు. హైదరాబాద్ ప్రజలకు మా రుచులు అందించాలని ఆశపడుతున్నామని చెప్పారు. సంప్రదలో మన అమ్మమ్మ ఎంతో ప్రేమగా వండినట్లు ఉండే సంప్రదాయ తెలుగు వంటకాలను వడ్డిస్తున్నామని తెలిపారు. మీరు ఎప్పుడూ ఇష్టపడే రుచి ఇప్పుడు అదే ఆత్మీయ అనుభవం హైదరాబాద్‌లోనూ లభిస్తుందన్నారు. ఈ రెస్టారెంట్ 5000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. నాలుగో అంతస్తులో 220 సీట్ల సామర్థ్యంతో కలదన్నారు. కాంటినెంటల్, చైనీస్ వంటకాలతో పాటు నెల్లూరు చేపల పులుసు, భీమవరం రొయ్యల వేపుడు వంటి దక్షిణ భారతీయ సంప్రదాయ వంటకాలను ప్రతిబింబించేలా దీనిని రూపొందించామన్నారు. స్నేహితులతో గడపడానికి, అర్ధరాత్రి ఆకలి తీర్చుకోవడానికి, వీకెండ్‌లో ప్రత్యేకంగా తినడానికి ఇది సరైన స్థలం అన్నారు.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, గచ్చిబౌలి జీహెచ్ఎంసీ కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డి, శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, గౌరవ పంచాయతీ రాజ్ అధ్యక్షుడు పసునూరి నరేంద్ర, సంప్రద మల్టీక్యూజిన్ రెస్టారెంట్ డైరెక్టర్ దయాకర్ బాబు సింగం తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని వేడుకలలో పోలీస్ సేవలు భేష్ : దర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : వినాయక నవరాత్రి వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ వారు అందించిన సేవలను లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కొనియాడారు. ఆయన సరూర్‌నగర్ సిఐ సైది రెడ్డి , ఎస్ఐలు మారయ్య, మహేందర్, గంగాధర్ రెడ్డి లను బుధవారం సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ వద్ద శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సుమారు 6000 వినాయక విగ్రహాలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిమజ్జనం జరిగాయని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా ప్రజలతో కలిసి నిద్రాహారాలు మానుకుని కృషి చేసిన పోలీస్ అధికారులను అభినందించారు. నిమజ్జనం కార్యక్రమంలో సహకరించిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మనోజ్, ప్రవీణ్ రెడ్డి, గణేష్ రెడ్డి, రంజిత్ పాల్గొన్నారు.

# ఘనంగా నరేష్ గంగపుత్ర జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు నరేష్ గంగపుత్ర జన్మదిన వేడుక బుధవారం పార్టీ నాయకుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు.పలువురు నాయ కులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్ష లు తెలిపారు. తన పుట్టినరోజు పురస్కరిం చుకొని ఆయన, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి ఆశీస్సులు తీసుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నరేష్ ను శాలువాతో సన్మానించి కేక్ తినిపించి పుట్టి నరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు మోనార్ భాగ్యానంద్ రావు, అమీను ద్దీన్, ఉష్శశ్రీ, జోగు శ్రీనివాస్, కాశీనాథ్ యాద వ్, నీరజ్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ తన తొలి ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌ను విడుదల ...!

The Wealth Company
MAXIMISES YOU

ముషీరాబాద్ మేజర్ న్యూస్:ముంబయి: పాంటోమాత్ గ్రూప్‌కు చెందిన ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్, అన్ని క్యాపిటలైజేషన్ విభాగాల్లో (లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్) అవకాశాలను వినియోగించుకోవడానికి రూపొందించిన తమ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ %-% ఒక కొత్త ఫండ్ ఆఫరింగ్ ఏ ఎఫ్ ఓ)ను ప్రకటించింది. ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ మౌలిక దృష్టికోణం %-% చాతుర్యంతో కూడిన పెట్టుబడులు, శాస్త్రీయ విచారణ, మరియు డిస్ట్రిబ్యూటర్-ఫస్ట్ విధానం.ఈ ఎన్ ఎఫ్ ఓ 2025 సెప్టెంబర్ 24న ప్రారంభమై, అక్టోబర్ 8న ముగుస్తుంది.ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్, సంస్థాపిత స్థాయి పరిశోధన, ప్రైవేట్ ఈక్విటీ (%జు%) తరహా విచారణ, మరియు రిటైల్ ఇన్వెస్టర్లకు సులభంగా అందుబాటులో ఉండే విధానాన్ని కలగలిపి, భారతీయ పెట్టుబడిదారులకు వినూత్న అనుభవాన్ని అందిస్తోంది. ఈ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ అసలు ఉద్దేశం %-% మార్కెట్ స్థితిగతుల, మౌలిక అంశాల, మరియు వాల్యూషన్ల ఆధారంగా మూడు విభాగాల్లో చురుకైన పెట్టుబడి పంపిణీ ద్వారా నిజమైన చాతుర్యాన్ని చూపించడం."ఇది కేవలం పేరుకు మాత్రమే ఫ్లెక్సిబిలిటీ కాదు. మేము ప్రైవేట్ ఈక్విటీ స్థాయిలో చేయబడ్డ లోతైన కంపెనీ మూల్యాంకనాన్ని పబ్లిక్ మార్కెట్లకు తీసుకువస్తున్నాం. స్పష్టత, నమ్మకం, మరియు బాధ్యతతో దీర్ఘకాలిక విలువ సృష్టించడమే మా లక్ష్యం," అని ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ వ్యవస్థాపకురాలు మరియు మేనేజింగ్ డైరెక్టర్ మధు లునావట్ పేర్కొన్నారు.

ఈ ఫండ్ రెండు ప్రత్యేకమైన పెట్టుబడి ఫ్రేమ్‌వర్క్‌లపై ఆధారపడి ఉంది.

"మా పెట్టుబడి తత్వం %-% నిబద్ధతతో కూడిన చాతుర్యాన్ని కలగలిపే విధంగా ఉంటుంది. చేంజ్ మరియు ఎడ్జ్ వంటి ఫ్రేమ్‌వర్క్‌లను ప్రొఫెషనల్ ఎక్స్పర్ట్స్ తరహా దర్యాప్తులతో మిళితం చేసి, స్థిరమైన రాబడులు మరియు నియంత్రిత నష్టాలతో పెట్టుబడులను అందించాలన్నదే మా లక్ష్యం," అని సీఐఓ %-% ఈక్విటీ, అపర్ణా శంకర్ గారు చెప్పారు.సాంప్రదాయ మ్యూచువల్ ఫండ్ వ్యూహాలు బాలెన్స్ షీట్ విశ్లేషణతో పరిమితమవుతుంటే, ద వెల్త్ కంపెనీ అయితే ప్రొఫెషనల్ ఎక్స్పర్ట్ స్టైల్ లోతైన విశ్లేషణను చేస్తుంది:ప్రమోటర్ యొక్క ఉద్దేశం, వారసత్వ స్పష్టత మరియు చానెల్ చెక్స్.ఫోరెన్సిక్ మరియు లీగల్ డ్యూ డిలిజెన్స్ %-% ప్రారంభ దశలోనే ఎర్రసిగ్నల్స్ గుర్తించేందుకు.మౌలికాంశాలు, వృద్ధి మార్గాలు మరియు క్వాంటిటేటివ్ సిగ్నల్స్ (లాభాల %ఽ% ధర మోమెంటం, వాలాటిలిటీ) ఆధారంగా ప్రత్యేక స్కోరింగ్ మోడల్స్.డైనమిక్ డాష్‌బోర్డ్‌ల ద్వారా నిరంతర పర్యవేక్షణ %-%మరియు అధిక నష్టాల నివారణకు ముందస్తు జోక్యం."భారతదేశం మ్యూచువల్ ఫండ్ రంగంలో డిస్ట్రిబ్యూటర్లే పట్టుకట్టే హుండా. వారికి సంస్థ స్థాయి రీసెర్చ్, మేనేజ్‌మెంట్, మళ్లీ సరళమైన ఎగ్జిక్యూషన్ అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం," అని ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ దెబాషిష్ మహంతి అన్నారు.డిస్ట్రిబ్యూటర్లు మరియు అడ్వైజర్లు ఈ కంపెనీ అభివృద్ధిలో కేంద్ర బిందువుగా ఉన్నారు. 110o నగరాలలో విస్తరించిన నెట్‌వర్క్, 450o ఫ్రాంచైజీ భాగస్వాములతో పాటు, ట్రైనింగ్, డిజిటల్ ఆన్‌బోర్డింగ్, మరియు సరళమైన ప్రక్రియల ద్వారా డిస్ట్రిబ్యూటర్లకు సాధికారత కల్పించడమే కంపెనీ ప్రధాన లక్ష్యం.

# లంచ్ సెట్ హై, హైదరాబాద్!

**సోషల్ వర్క్ డే కాంబోలు 399 నుండి ప్రారంభం**




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇప్పుడు హైదరాబాదీలు తమ లంచ్ అవర్స్‌ను మళ్లీ ఆస్వా దించవచ్చు. మైండ్‌స్పేస్ సోషల్ కొత్తగా అందిస్తున్న లంచ్ సెట్ మెనూ కేవలం 399 (అన్ని పన్నులు కలిపి) మాత్రమే. ప్రతి సెట్‌లో ఒక రుచికరమైన మెయిన్ కోర్స్, ఒక రిఫ్రెషింగ్ మాక్‌టెయిల్, చివరగా ఒక వెనిల్లా ఐస్‌క్రీమ్ స్కూప్ ఉంటాయి. మెనూలో సోషల్ ప్రత్యేకతగా ఉన్న కంఫర్ట్ %ఽ% క్విర్కీ ఫ్లేవర్స్ కలయికను లంచ్ టేబుల్‌కి తీసుకొస్తుంది. వీటిలో క్రంచీ క్వినోవా %ఽ% వెజ్జీ బర్గర్, క్లాసిక్ మాక్ ఎన్ చీజ్, కర్రీడ్ వెజిటబుల్స్‌తో పెన్నే, ఖీచ్డీ ఔర్ చార్ యార్, పంజాబీ కడీ విత్ రైస్, పనీర్ మఖానీ బిర్యానీ మరియు మరెన్నో ఉన్నాయి. నాన్ వెజిటేరియన్ ఆప్షన్స్ గా అల్టిమేట్ ఫ్రైడ్ చికెన్ బర్గర్, బటర్ చికెన్ విత్ రైస్ లేదా రోటీ, చికెన్ మఖానీ బిర్యానీ, గోవా ప్రాన్ కర్రీ, నినా ఆంటీ మటన్ ధన్సాక్ వంటివి అందుబాటులో ఉన్నాయి. ఇవి వరుసగా ?499 మరియు ?599 (అన్ని పన్నులు కలిపి) ధరల వద్ద లభిస్తాయి. మాక్‌టెయిల్స్‌లో పింక్ క్రీమ్, స్పైస్డ్ గువా, ఖస్ %ఽ% చిల్లీ, వర్జిన్ మోజిటో, హోమ్‌మేడ్ లెమనేడ్ వంటి ఆప్షన్స్ ఉన్నాయి. అలాగే, డైనింగ్ అనుభవాన్ని మరింత ప్రత్యేకంగా మార్చుకోవాలనుకునే వారికి కేవలం ?150కి కాక్‌టెయిల్ ఆడ్-ఆన్ సదుపాయం కూడా ఉంది. వివరాలు: అందుబాటులో: సోమవారం నుండి శుక్రవారం వరకు, టైమింగ్: మధ్యాహ్నం 12:00 నుంచి 4:00 వరకు, వేదిక: మైండ్‌స్పేస్ సోషల్.



# కూకట్‌పల్లిలో ఆర్డర్ చేసిన ఇడ్లీ సాంబార్‌లో బొద్దింక...

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఉదయం సమయంలో టిఫిన్ చేద్దామని ఆన్లైన్ ఓ వ్యక్తి ఇడ్లీ సాంబార్ ఆర్డర్ ఇవ్వడంతో అందులో బొద్దింక రావడంతో అవాక్కయ్యారు. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ లో గల ఏరువాక టిఫిన్ సెంటర్లో స్థానికంగా ఉండే ఓ వ్యక్తి ఆన్లైన్ పై ఇడ్లీ సాంబార్ ఆర్డర్ ఇచ్చాడు. దీంతో డెలివరీ బాయ్ సదర్ వ్యక్తికి ఇడ్లీ సాంబార్ అందించగా దానిని తినడానికి ప్రయత్నించిన సదరు వ్యక్తి అందులో బొద్దింక కనబడడంతో అవ్వకయ్యారు. టిఫిన్ సెంటర్లలో సూచి శుభ్రత పాటించని కారణంగా ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్న నిర్వాహకులు మాత్రం పరిసరాల పరిశుభ్రత విషయంలో శ్రద్ధ వహించడం లేదని వినియోగదారుడు ఆరోపించారు. ఈ విషయమైతాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలియజేశారు.

# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధ వారం తెలంగాణ యువజన రజక సంఘం మల్కాజిగిరి ప్రెసిడెంట్ పత్తికొండ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి రజక సంఘం నాయకులు, వివిధ ధోభి ఘాట్ లకు చెందిన నాయకులతో పాటుగా కాంగ్రెస్, బీజేపీ, టీడీ పీ, బీసీ కుల సంఘాల నాయకులు హాజరై, చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చిట్యాల ఐలమ్మ అన్నారు. బాంచన్ దొర, నీ కాళ్లు మొక్కుతా అనే ఆనాటి ధీనస్థితికి ఆమె చరమగీతం పాడిందన్నారు. దొరల గడీలలో గడ్డి మొలిపించిన ఘన చరిత్ర వీరనారి ఐల మ్మది అన్నారు. సాయుధ రైతాంగ పోరాటం లో చాకలి ఐలమ్మ వీరోచితమైన పోరాటం చూసి దేశ్ ముఖ్ లు గజగజలాడారన్నారు. దున్నేవాడిదే భూమి అని ఆ రోజులలో దేశ్ ముఖ్ లను గడగడలాడించడమే కాకుండా, ఆనాటి సామాజిక సమస్యలపై రాజీ లేని పోరాటం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, జీడి సంపత్ గౌడ్, నోరి సత్యమూర్తి, పోతుల వినోద్ యాదవ్, నిరంజన్, జీడి నవీన్, బీజేపీ జిల్లా కో-కోశాధికారి మ జీడి బాలచందర్ గౌడ్,ప్రభుగుప్తా, బక్కనాగరాజు పి.సుందర్ యాదవ్, గణ, రాందాస్ ధనరాజ్, గణేష్, కిరణ్ ముదిరాజ్, అనిల్ మహాశెట్టి, రాకేష్ , సంతోష్ గౌడ్, చందు,జీడి సాయిగౌడ్ టీడీపీ సీనియర్ నాయకులు వగ్గు చంద్రశేఖర్, కరణం గోపి, అప్పల శీను, బత్తిని నరసిం హగౌడ్, మల్కాజిగిరి బీసీ సంఘాల నాయ కులు, రామకృష్ణా పురం,జ్యోతినగర్, గౌతం నగర్ దోబీ ఘాట్ సంఘాల నాయకులు, ఓల్డ్ మల్కాజిగిరి రజక సంఘం నాయకులు, తెలంగాణ యువజన రజక సంఘం సభ్యు లు రమేష్, అరుణ్, నాగరాజు, రవి, మహేష్ , బాలరాజ్,దశరథ్, గిరి, కొండన్న, నాగరాజు, డి.మహేష్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# అంగరంగ వైభవంగా గణనాధుడి నిమజ్జనోత్సవం

## హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఎంజెనగర్ కాలనీ, గాయత్రీనగర్ కాలనీలో మంగళవారం రాత్రి రెబల్ ఆర్గానిక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఎన్ వీ. రోహిన్ కుమార్, డీజే శివ సమన్వయంతో నిర్వహిం చిన గణేష్ నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వీ ఎస్ ప్రభాకర్ తదితరులు హాజరైనా రు. పెద్ద ఎత్తున కాలనీల ప్రజలు, భక్తులు పాల్గొని జై భోలో గణేష్ మహారాజ్ అంటూ నినాదాలు, యువత నృత్యాలు, కోలాటంతో కోలాహలంగా గణనాధుడి నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక బిఆర్ఎస్ నాయ కులు జేపీసీ వెంకన్న, భాగ్యానంద్ రావు, అమీనుద్దీన్, వంశీముదిరాజ్, మోనార్ శివశంకర్, గౌలీకర్ దినేష్, బాలస్వామి, బీజేపీ రాష్ట్ర నాయకు లు ఆర్ కె శ్రీనివాస్, ఎంజే కాలనీ సింగ్, గాయత్రీనగర్ కాలనీ అధ్యక్షుడు కాంటేకార్ మహేష్, ఆయా కాలనీలకు చెందిన మహిళ లు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నగరంలో రోడ్ల నిర్వహణ, రోడ్డు భద్రతా చర్యలు అభినందనీయం

## జిహెచ్‌ఎంసీకి సుప్రీంకోర్టు రోడ్డు భద్రతా కమిటీ చైర్మన్ జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ప్రశంస

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హైదరాబాద్ నగరంలో రోడ్ల నిర్వహణ, రోడ్డు భద్రతా చర్యలు అభినందనీయమని జిహెచ్ఎంసీని సుప్రీంకోర్టు రోడ్డు భద్రతా కమిటీ (%ాజజశీ=ా%) ఛైర్మన్, జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ప్రశంసించారు.రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతా చర్యల అమలులో కార్పొరేషన్ చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.బుధవారం నగరంలోని బంజారాహిల్స్ తాజ్ కృష్ణ హోటల్‌లో రోడ్డు భద్రతా కమిటీ సమావేశం సుప్రీంకోర్టు రోడ్డు భద్రతా కమిటీ (%ాజజశీ=ా%) ఛైర్మన్, జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు, హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ డా. జితేందర్, పురపాలక కార్యదర్శి ఇలంబరితి, జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌తో పాటు పోలీసు, రెవెన్యూ, హెచ్ఎండిఏ, రవాణా శాఖ, ఆర్అండ్‌బీ, ట్రాఫిక్ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇతరుల ప్రాణాలను మనం కాపాడితే, భగవంతుడు మన ప్రాణాలను కాపాడతాడు" అనే భగవద్గీత లోని ఓ వాక్యాన్ని సమావేశంలో చైర్మన్ ప్రస్తావించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల్లో ఎవ్వరూ చనిపోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.సమావేశంలో పలు శాఖలు రోడ్డు భద్రతా చర్యలపై తమ శాఖ తీసుకున్న చర్యలను వివరించారు.గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా చేపట్టిన రోడ్డు భద్రతా కార్యక్రమాలను జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా చైర్మన్ కు వివరించారు.రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు, ప్రయాణికులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు నగరంలో 1,687.76 కి.మీ రోడ్లపై లేన్ మార్కింగ్, 3,949 జీబ్రా క్రాసింగ్స్, 3,453 ప్రదేశాల్లో అడ్డ బార్ గుర్తులు, 3,335 సైన్‌బోర్డులు ఏర్పాటు చేశామనీ కమిషనర్ తెలిపారు. ప్రధాన రోడ్లలో ప్రతి సంవత్సరానికి ఒకసారి లేని మార్కింగ్ చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.పాదచారుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. నగరంలో 212.71 కి.మీ మేర కొత్తగా ఫుట్‌పాత్‌లు వేయడం, మరమ్మత్తులు చేపట్టామన్నారు. 23 ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణం చేపట్టి ఇప్పటికే




15 పూర్తి చేశామన్నారు. 50 కూడళ్ల అభివృద్ధి పనులు ఇప్పటి వరకూ పూర్తి చేశామన్నారు.నగరవ్యాప్తంగా 92 బ్లాక్ స్పాట్లను గుర్తించి ఇప్పటికే 75 బ్లాక్ స్పాట్ లలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టమన్నారు. రోడ్డు భద్రతా డ్రైవ్ లో భాగంగా జూలై 2025 నుంచి ఇప్పటివరకు 1,442 గుంతలు పూడ్చివేసి, 574 క్యాచ్‌పిట్ మరమ్మతులు, 328 క్యాచ్‌పిట్ కవర్లు మార్చడం, 12 సెంట్రల్ మీడియన్ పనులు పూర్తిచేశామన్నారు.గత, ప్రస్తుతం ఆర్థిక సంవత్సరాల్లో రోడ్డు నెట్వర్క్ బలోపేతం పై దృష్టి పెట్టామని కమిషనర్ చెప్పారు అబిడ్స్, ఎంజే మార్కెట్, ఖైరతాబాద్, టోలిచౌకీ ఫ్లైఓవర్, సనత్‌నగర్, మాధాపూర్, సికింద్రాబాద్, సైదాబాద్ ప్రాంతాల్లో తారు , సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని కమిషనర్ ఆర్ వి కర్ణన్ చైర్మన్ కు నివేదించారు.కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ఛైర్మన్, జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే, జిహెచ్ఎంసీ రోడ్డు భద్రతా చర్యలను అభినందిస్తూ, ప్రమాదాల నివారణలో అన్ని శాఖలూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.




# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఈ నెల 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ కోర్టులో నిర్వహిస్తున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు ఇది వరకు కోర్టు ముందుకు రాని కేసులు పరిష్కరించుకునేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాలు తక్షణ పరిష్కారం పొందవచ్చని, సమయం, డబ్బు వృథా కాకుండా ఉంటుందన్నారు. రాజీ కాదగిన క్రిమినల్, సివిల్ కేసులు, కుటుంబ తగాదాలు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ వెహికిల్ ఆక్సిడెంట్‌లు, చిట్‌ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, డ్రంకెన్ డ్రైవ్, చెక్ బౌన్స్, బ్యాంక్‌కు సంబంధించిన కేసులు, బీఎస్ఎన్ఎల్ ప్రీలిటిగేషన్ కేసులను సులువుగా పరిష్కరించుకోవచ్చని వివరించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాలకు విశేష స్పందన

## ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడమే మా సంకల్పం
## - అంజన్ కుమార్ యాదవ్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. డివిజన్ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీ, ఎర్రగడ్డ, శాస్త్రీనగర్, సుల్తాన్‌నగర్, కళ్యాణ్‌నగర్ ఫేజ్ 3 బస్తీలలో ఏకేవై ఫౌండేషన్ వారు బుదవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరిక్ష శిబిరాలకు ప్రజల్లోంచి విశేష స్పందన లభించింది. ఉదయం నుండి మధ్యానం వరకు నిర్వహించిన ఈ శిబిరాలను టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి యం.అంజన్ కుమార్ యాదవ్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షల రూపాయల వైద్యాన్ని చేయించుకోలేక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాలన్న సంకల్పముతో ఏకేవై ఫౌండేషన్ ఆద్వర్యంలో ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో హర్షించ దగ్గ విషయం ఇందులో భాగంగా నేడు శిబిరాలను ఏర్పాటు చేసి 500 మందికి పైగా పరిక్షలు నిర్వహించి ఉచితంగ మందులు, కళ్ళద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్ సౌకర్యం కల్పించడం ఎంతో పుణ్య కార్యక్రమం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఇన్‌చార్జులు మోసిన్ ఖురేషి , ఎర్రకృష్ణ కుమార్, శ్రీనివాస్, రాజశేఖర్, బాల్‌రాజ్, కాంగ్రేస్ పార్టీ నేతలు ఖాజా పాష , జాహంగీర్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి
## రిటైర్డ్ అడిషనల్ ఎస్‌పి పద్మనాభ రెడ్డి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : తెలుగు సంస్కృతి సంప్రదాయలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డ్ అడిషనల్ ఎస్ పి పద్మనాభ రెడ్డి అన్నారు. శ్రీ నటరాజ కూచిపూడి కళానిలయం 12వ వార్షికోత్సవ వేడుకలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మనాభరెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాలుగా నటరాజ కూచిపూడి కళానిలయం అనేక విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయలన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. సభకు ముందు కళాకారుల ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రముఖ ఒడిసి నాట్య గురువు రామన్ కుమారి, హైకోర్టు అడ్వకేట్ జెస్సీ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భోజిరెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బోధిశ్రీ, సంస్థ అధ్యక్షురాలు చల్ల హిమబిందు తదితరు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణలో దేశంలోనే తెలంగాణను ట్రెండ్ సెట్టర్ చేస్తాం

## మంత్రి వివేక్ వెంకటస్వామి



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి కల్పించే విషయంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ట్రెండ్ సెట్టర్గా చేస్తాని కార్మిక, గనుల శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.
తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ పథకం కింద శిక్షణ పొందిన 18 మంది ఎలక్ట్రీషియన్లు జర్మనీలో ఉద్యోగానికి ఎంపికైన 18 మంది ఎలక్ట్రీషియన్లకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఇండో యూరో సింక్రనైజేషన్(ఐఈఎస్) సంస్థ వీరికి ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చారని ఈ శిక్షణ పూర్తి చేసుకొని అన్ని పరీక్షల్లో నెగ్గిన వీరు జర్మనీలో ఉద్యోగం చేయడానికి వెళ్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇతర దేశాల్లో సైతం మన యువత పనిచేసేలా వత్తి నైపుణ్య శిక్షణ ఇస్తున్నదని అన్నారు. వీరు నెలకు రూ. 2.6 లక్షల వేతన ప్యాకేజీని పొందనున్నారని తెలిపారు ఈ పథకం ద్వారా ఇక్కడి వారి కుటుంబాలు ఆర్థిక పరిస్థితులు మెరుగవుతాయని అన్నారు. త్వరలోనే ఇండో యూరో సింక్రనైజ్ సంస్థ కార్యకలాపాలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తతం చేస్తామని గ్రామీణ ప్రాంతల్లో యువతకు నైపుణ్య శిక్షణ పెంచేందుకు పలు కార్యక్రమాలు క్యాంపులు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండో యూరో సింక్రనైజేషన్ సీఈవో డాక్టర్ బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం-మిలాద్ ఉన్ నబీ పండుగలు ప్రశాంతంగా జరుగడంపట్ల నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్కు కృతజ్ఞతలు-త్రిమూర్తి పిళ్లయ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జంట నగరంలో జరిగిన గణేష్ నిమజ్జనం,మిలాద్ ఉన్ నబీ పండుగలు ప్రశాంతంగా ముగియడం పట్ల ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్గార్కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తు న్నట్లు ప్రముఖ సంఘ సేవకులు, జంతు ప్రేమికుడు త్రిమూర్తి పిళ్లైయ్ తెలిపారు. బుధవారం నాంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని,ఇరు మతాల పండుగలు ఒకేసారి వచ్చినా,ఇరు మతాలకు చెందిన ప్రజలు శాంతి,సామరస్యంతో గణేష్ నిమజ్జనం శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగిందని, డి.జె.లకుకూడ నగర పోలీస్ కమీష నర్ ఎంతో చొరవ తీసుకుని,డి.జె. శబ్దాలకు అడ్డుకట్టవేసిన ఘనతకూడ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్గారికే దక్కుతుందని ఆయన చెప్పారు. నగర పోలీసు ఉన్నతాధి కారులు,జోన్,డివిజన్,పోలీస్ స్టేషన్ స్థాయికి చెందిన కిందిస్తాయి పోలీసు లు అధికారులు,పోలీసు సిబ్బంది, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఏ.ఆర్. పోలీసులు, ఇతర జిల్లాలనుంచి వచ్చిన పోలీసు బలగాలు, టాస్క్ఫోర్స్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు,బల్దియా, జలమండలి, విద్యుత్,ఆర్. అండ్ బి. ,రెవెన్యూ అధికార సిబ్బంది ఎంతో సమన్వ యంతో వ్యవహారించడంతో గణేష్ నిమజ్జనం,మిలాద్ ఉన్ నబీ పండుగలు ప్రశాంతం,శాంతియుత వాతావరణంలో ముగిశాయన్నారు. ఆదివారం రోజున ముస్లీం మతస్తులు నిర్వహించే మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపు ఉత్సవాలుకూడా ప్రశాంత వాతావరణంలో ముగిసేవిధంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. రాబోవు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలుకూడ ప్రశా ంతంగా జరిగేందుకు నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఆయన కోరారు.

# దశల వారీగా అభివృద్ధి పనులు  పూర్తి చేస్తున్నా : కార్పొరేటర్ శ్రవణ్

### సీతారాంనగర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అన్ని కాలనీ లు, బస్తీలలో సీసీ రోడ్డు తదితర అభివృద్ధి పనులను దశల వారీగా పూర్తి చేస్తున్నామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. బుధవారం ఆయన, సీతారాంనగ ర్ కాలనీలో జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కి ల్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేప ట్టనున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడు తూ, అన్ని కాలనీలు, బస్తీలలో సీసీ రోడ్డు తదితర అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. తమ కాలనీలు, బస్తీలలో చేపడుతున్న పలు అభివృద్ధి పను లలో స్థానిక ప్రజలు భాగస్వామ్యమై వాటిని నాణ్యత ప్రమాణాలతో పూర్తయ్యే విధంగా నిరంతర పర్యవేక్షణ చేస్తుండాలని ఆయన సూచించారు. అనంతరం కార్పొరేటర్, బల రాంనగర్ లో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ  పనులలో నాణ్యతను పాటిస్తూ సాధ్యమై నంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు వినియో గంలోకి తీసుకుని రావాలని ఆయన అధికా రులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఈ మహేష్, రమేష్, మదన్, సాయిబాబా, నాగరాజ్, సాయిసుమంత్, వర్ష, వెంకటేష్, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లో మౌలిక సదుపాయాల కల్పనే నా లక్ష్యం - కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ పరిధిలో మాధవ నగర్ కాలనీ లో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్ పనులను వంగ మధుసూదన్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులు కాలనీ వాసులతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... డివిజన్ లోని ప్రతి బస్తీ, ప్రతి కాలనీ రహదారులను అధునాతన హంగులతో తీర్చిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. చంపాపేట్ డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. చంపాపేట్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏ.ఈ సురేష్, మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు కె.హనుమంత్ రెడ్డి, సెక్రెటరీ బెనర్జీ, కోశాధికారి కే.మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనసూయ, హనుమంత్ రెడ్డి, విజయసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు పి.మణిపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు మునగాల కోదండం, శంబుప్రసాద్, సత్తయ్య, పాండయ్య నరసింహ సెట్, పురుషోత్తం రెడ్డి, ముత్యాలు, లక్ష్మ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సుంకరి రమేష్ గౌడ్, లింగాల దశరథ్ గౌడ్, శ్రీధర్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా సాగిన నారీ శక్తి పర్వం

### జయంతి వేడుకల్లో పాల్గొన్న కన్వీనర్ సీమా జైన్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారీ శక్తి పర్వం వేడుకలు కన్నుల పండువ గా సాగాయి. అగర్వాల్ సమాజ్ తెలంగాణా ప్రతి సంవత్సరం నిర్వహించేలా ఈ సంవత్సరం కూడా మహారాజా శ్రీ అగ్రసేన్ మహారాజ్ జయంతి మహోత్సవాన్ని సెప్టెంబర్ 22న న శంషాబాద్ జిల్లా క్లాసిక్ కన్వెన్షన్-3లో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ రీతూ అగర్వాల్, వైస్ చైర్మన్ డింపుల్ అగర్వాల్, ఆర్తి అగర్వాల్ ఆధ్వర్యంలో శ్రీ అగ్రసేన్ నారీ శక్తి మహిళా ఉత్సవాన్ని బుధవారం అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో అన్ని మహిళా శాఖల పదాధికారిణులు పాల్గొన్నారు. అగ్రసేన్ జయంతి ప్రధాన సంయోజకురాలు, సంయుక్త మంత్రి డాక్టర్ సీమా జైన్, సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా , కల్చరల్ కమిటీ ఛైర్మన్ రీతూ అగర్వాల్, డింపుల్ అగర్వాల్, రజని అగర్వాల్, ఆర్తి అగర్వాల్, అనూ కేడియా, అంజనీ అగర్వాల్, కపూర్చన్ గుప్తా, నవీన్ అగర్వాల్, పాస్ట్ ప్రెసిడెంట్ మనీష్ అగర్వాల్, అడ్వైజర్ బద్రి విశాల్ బన్సల్, హరీష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. సమాజ్ లోని అన్ని శాఖల పదాధికారిణులు ఈ మహిళా ఉత్సవంలో పాల్గొన్నారు.

# సన్మానం..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్, విశ్వం బర గజల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీరామ్ సార్ వారి హాషితా బాస్పలు అనే పుస్తకాన్ని విడుదల చేసిన సందర్భంలో డాక్టర్ బిక్కి కృష్ణ గారి ఆధ్వర్యంలో జరిగిన కవిసమ్మేళనంలో మానవత్వమా నేర్చుకో అనే అంశం మీద డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్, తెలుగు అధ్యాపకుడు, ప్రభుత్వ సిటీ జూనియర్ కళాశాల, హైదరాబాద్ వారిని డాక్టర్ బిక్కి కృష్ణ గారి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది

## ఎప్పటికప్పుడు చెత్తను తరలిద్దాం - చెత్త రహిత కాలనీలుగా తీర్చిదిద్దుదాం

### పారిశుధ్య సిబ్బందికి చెత్త రిక్షాల పంపిణీలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః బిఎన్ రెడ్డినగర్ డివిజన్ పరిధి సాహెబ్ నగర్ శ్రీ సీతా రామాం జనేయ స్వామి కళ్యాణ మం డపంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పారిశుద్య సిబ్బం దికి చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని చిన్ని చిన్నదారుల్లో చెత్త సేకరణను సులభతరం చేయడానికి, పారిశుద్య కార్మికులకు చెత్త సేకరణలో సహాయ పడటంతో పాటు పరిశుభ్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ రిక్షాలు పంపిణీ చేయడం జరిగిందని ప్రజల ఆరోగ్యం, కాలనీల పరిశుభ్రత కోసం కష్టపడుతున్న సిబ్బందికి ఇలాంటి సౌకర్యాలు అందించడం ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందన్నారు. కాలనీలో ఎప్పటికపుడు చెత్తకుప్పలు తొలగించాలని కాలనీ వాసులు ఇబ్బందులు పడకుండా ప్రతి రోజు కాలనీలోని రోడ్లు శుభ్రపరచాలని పారిశుద్య కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఇ నీలిమ, ఎస్ఎస్ అజీమొద్దిన్, జవాన్ యాదయ్య, బిజెపి నాయకులు విష్ణువర్ధన్రెడ్డి, మహేష్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యంలో రసాయన, జీవశాస్త్రాల పాత్రపై చర్చాగోష్ఠి

**● ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రాన్స్ ప్రొఫెసర్ రెనే గ్రీ, సెమినార్‌ను ప్రారంభించిన ఐఐసీటీ పూర్వ డైరెక్టర్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వైద్యానికి సంబంధించిన పదార్థాలు: రసాయన, జీవ శాస్త్రాల పాత్ర' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో బుధవారం చర్చాగోష్ఠిని నిర్వహించారు. ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలను ఒకచోట చేర్చి, వైద్య శాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో,సామాజిక సవాళ్లను పరిష్కరించడంలో రసాయన, జీవ శాస్త్రాల యొక్క పరివర్తన పాత్రను అన్వేషించడానికి వీలు కల్పించారు. ఫ్రాన్స్ లోని రెన్నెస్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, సీఎన్ఆర్ఎస్ రీసెర్చ్ డైరెక్టర్ ఎమిరిటస్ ప్రొఫెసర్ రెనే గ్రీ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని 'పరిశోధనలో ఆవిష్కరణ యొక్క కీలక పాత్ర' అనే అంశంపై ప్రారంభోపన్యాసం చేశారు. శాస్త్రీయ ఆవిష్కరణలో కాకతాళీయంగా కలిసొచ్చిన అదృష్టం (సెరెండిపిటీ), ఉత్సుకత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ,శాస్త్రీయ పరిశోధనకు ఫ్రాన్స్ లోని పరిశోధనావకాశాలను వివరించారు. బయోమెడికల్ పరిశోధన, మానవ ఆరోగ్య సంరక్షణలో దాని సామర్థ్యాన్ని నొక్కిచెప్పే సీఎల్ కే కినేస్ ల నూతన, అత్యంత ఎంపిక చేసిన నిరోధకం అయిన డీబీ18 ఆవిష్కరణపై ప్రొఫెసర్ గ్రీ లోతైన అవగాహన కల్పించారు. ఐఐసీటీ మాజీ డైరెక్టర్, గీతం విశిష్ట ప్రొఫెసర్ డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ అతిథులను స్వాగతించగా, పై ల్యాబ్స్ కు చెందిన డాక్టర్ ప్రథమ మాట్లాడుతూ, పరిశోధకులతో చురుకుగా సంభాషించాలని, సైన్స్ ను కెరీర్ మార్గంగా ఎంపిక చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కొత్త ఆహార అభివృద్ధి, కాలుష్య కారకాల పర్యవేక్షణ' అనే అంశంపై సీసీఎంబీలోని బయాలజీ శాస్త్రవేత్త డాక్టర్ లాబన్యామోయ్ కోల్ ప్రసంగించారు. 'సుస్థిర సమాజం కోసం స్టీరియో కెమిస్ట్రీ, సింథటిక్ పద్ధతుల అభివృద్ధి ప్రభావం' అనే అంశంపై హైదరాబాదు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎ.కె.సాహూ ఉపన్యసించారు. గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంత రామకృష్ణ తన దృక్పథాలను ఆన్ లైన్లో పంచుకున్నారు. గీతంలో నెలకొల్పిన అత్యాధునిక ప్రయోగశాలలను అతిథులంతా సందర్శించి, అక్కడ పరిశోధనలు చేస్తున్న అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లతో సంభాషించారు. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, ఫుడ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ నిహారిక పరిశోధనా సౌకర్యాల ప్రాముఖ్యత పై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు, సహ-నిర్వాహకులు ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల, డాక్టర్ పూర్ణచంద్రరావు, డాక్టర్ శివకుమార్ ఇందులో అతిథులుగా పాల్గొన్న, దీనిని సద్వినియోగం చేసుకున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రశంసా పత్రాల పంపిణీతో ముగిసిన ఈ సెమినార్ లో దాదాపు 150 మంది విద్యార్థులు, 20 మంది పరిశోధనా స్కాలర్లు పాల్గొని అత్యాధునిక శాస్త్రీయ పురోగతిపై లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు.

# పోరాటాలు నడిపిన వీర వనిత చాకలి ఐలమ్మ

**● తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేద్దాం ● సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టీ నరసింహ**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిరంకుశ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనకు, భూస్వాముల దోపిడీకి వ్యతరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టీ నరసింహ కొనియాడారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట సేనాని చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా ఈ.టీ నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఛాయాదేవి, జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, మామిడి చెట్ల వెంకటస్వామి తదితరులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 79వ వార్షికోత్సవాలు కటౌట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ.టీ నరసింహ మాట్లాడుతూ నిజాం నిరంకుశ వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ రైతులు వీరోచిత పోరాటం చేసారని, కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో భూస్వాముల అరాచకాలను ఎదిరించి భూమి కోసం పోరాడారని గుర్తు చేసారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ నేతలు వక్రీకరించి, అబద్ధాలతో రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ మతవిద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. హిందువులు, ముస్లింలు కలసి సంఘటితంగా నియంతృత్వ నిజాం సర్కార్ కు వ్యతరేకంగా చేసిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటం అని, ఇది చెరిత్ర అని, దీనిని వక్రీకరిస్తే బీజేపీ నేతలకు తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుండి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని వార్షికోత్సవాలను జయప్రదం చేయాలనీ ఈ.టీ నరసింహ పిలుపునిచ్చారు. వి ఎస్ బోస్ మాట్లాడుతూ చారిత్రాత్మక తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమే అని తెలిపారు. నిరంకుశ రాచరికానికి వ్యతిరేకంగా హైదరాబాద్ నడిబొడ్డున వీరోచిత పోరాటం చేసిన మఖ్దూమ్ మొహియుద్దీన్, బద్దం యెల్ల రెడ్డి, రావి నారాయణ రెడ్డి కమ్యూనిస్టు నేతలేనని, ఎక్కడా మత ప్రమేయం లేదని, ఇది నిజాం నిరంకుశ పాలనా మరియు భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాటంగా పేర్కొన్నారు. ఇది చరిత్ర అని వి ఎస్ బోస్ గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ఆరుట్ల రాజ్ కుమార్,బాలకృష్ణ బి.కిషన్,కళ్యాణ్,అనిల్ ,సుశాంత్,భాను,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుతో ముడివడిన జీవనం నాది



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలుగు టైపింగ్, షార్ట్ హ్యాండ్ నేర్చుకోవడంతో ప్రారంభమై ఒక విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పదవి వరకు అన్ని స్థాయిల్లో తెలుగు భాషా సాహిత్యాలతోనే తన జీవనం పెనవేసుకొని సాగిందని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ టి. గౌరీ శంకర్ అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో గౌరీ శంకర్ బుధవారం 120వ పరిణతవాణి ప్రసంగకర్తగా పాల్గొన్నారు.అంతర్జాతీయ తెలుగు కేంద్రంలో ఎడిటోరియల్ అసిస్టెంట్ గా ఉద్యోగంలో చేరానని,ఆ తర్వాత అది తెలుగు విజ్ఞాన పీఠంలో, ఆపీఠం తెలుగు విశ్వవిద్యాలయంలో విలీనం కావడంతో అనేక హోదాల్లో సేవలందించి పదవీ విరమణ చేయడం సంతృప్తినిచ్చిందని తెలిపారు. కవిత్వం, కథ, నవల, వ్యాసం వంటి ప్రక్రియలో రచనలు చేశానని, డాక్టర్ సి. నారాయణ రెడ్డి పర్యవేక్షణలో ఎంఫిల్,పిహెచ్డి పరిశోధన చేశానని గౌరీశంకర్ వివరించారు. 1975 నుంచి 2017 వరకు 5 ప్రపంచ తెలుగు మహాసభల్లో పనిచేయటం మరువరాని అనుభవమన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ గౌరీ శంకర్ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే సహృదయుడు అన్నారు. అందరికీ ఆయన తెలుగు విశ్వవిద్యాలయం గౌరీ శంకర్ గా గుర్తుంటారని తెలిపారు. గౌరీ శంకర్ కృషిని గుర్తించి ఇటీవలే పరిషత్తు కార్యవర్గ సభ్యులుగా నియమించి గౌరవించామని శివారెడ్డి తెలిపారు.పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ గౌరీ శంకర్ తెలుగు భాషా సాహిత్యాల పరివాప్తికి ఇతోధికమైన కృషి అందిస్తున్నారని ప్రశంసించారు.ప్రముఖ రచయిత్రి రంగరాజు పద్మజ గౌరవ అతిథిగా పాల్గొన్నారు.ప్రాచ్యకళాశాల ప్రధానాచా ర్యులు డాక్టర్ సిల్మా నాయక్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## తెలంగాణలో బీజేపీ అధికారం రావడం ఖాయం

**ఎన్. గౌతమ్ రావు రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎన్. గౌతమ్ రావు గారు మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా మేకల కీర్తి హర్షకిరణ్ ను గౌతమ్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, కనకట్ల హరి, ప్రభు గుప్తా, శ్రీధర్ రావు, దేవుడు కుమార్, నాగరాని, రమేష్, ప్రదీప్ తదితరులు పాల్గొని ఘనంగా సన్మానం చేశారు.

## నూతన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గౌతమ్ రాజును కలిసిన రవిప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర శాఖ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎన్. గౌతమ్ రావును బుధవారం రోజున బీజేపీ నగర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కనకట్ల హరి పాల్గొన్నారు.

## సీతాఫలమండి డివిజన్‌లో పరిమితులు మించి నిర్మాణాలు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. మైలార్ గడ్డ మెయిన్ రోడ్ ఆశీర్వాద్ క్లాత్ షో రూమ్ పక్క వీధిలో ఇష్టానుసారంగా పరిమితులు మించి నిర్మిస్తున్న నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆత్మహత్యల నివారణ, అవగాహన కార్యక్రమం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని (సెప్టెంబరు 10) పురస్కరించుకుని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని మానసిక శాస్త్ర (సైకాలజీ) విభాగం ఆత్మహత్యల నివారణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా సంగీత ప్రదర్శనలు, మానసిక ఆరోగ్యం పట్ల సంఘీభావం, సామూహిక బాధ్యతను ప్రతిబింబించే ఆత్మహత్యల నివారణ కార్యక్రమాలు జరిగాయి. ఆత్మహత్యపై దృక్పథాన్ని మార్చడం అనే అంశంపై గోడ పత్రికల రూపకల్పన, నినాదాల తయారీ పోటీలను నిర్వహించారు. ఆత్మహత్యల నివారణపై డాక్టర్ కున్మున్ ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఈనెల 15వ తేదీ వరకు ఆత్మహత్యల నివారణ వారోత్సవాన్ని కూడా నిర్వహిస్తున్నారు.

# వినాయక్ నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి తన శాయ శక్తులా కృషి చేస్తున్నానని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సింహాద్రీ నగర్ (పీబీ డీఏవీ స్కూల్ సమీపం) లో రూ 13 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఆమె భూమి పూజ చేశారు.అనంతరం కార్పొరేట ర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వినాయ క్ నగర్ డివిజన్ పరిధలోని అనేక కాలనీలు, మురికి వాడలలో అనునిత్యం పర్యటిస్తూ స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసు కుని, వాటిని సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినిధులు మంజూరు చేయించి, వారందరి సహాకారంతో ఆయా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపా రు.ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, నీటి వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటు న్నానని ఆమె చెప్పారు. అంతే కాకుండా వివిధ ప్రాంతాల్లో ప్రతి యేటా ఉత్పన్నమ య్యే వరద నీటి సమస్యలతో కాలనీల ప్రజ లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారా నికి బాక్స్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఈ నాలుగున్నర సంవత్స రాలు తన పదవీ కాలంలో పరిష్కరించటం జరిగిందన్నారు. కాలనీలలో వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి అవుతుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలి పారు. రానున్న కాలంలో వినాయక్ నగర్ డివిజన్ మరింతగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని డివిజన్ ప్రజలు భావి స్తున్నారని చెప్పారు. తనపై వారికున్న విశ్వా సానికి అనుగుణంగా వినాయక్ నగర్ డివి జన్ ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చదిద్దు తానని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం సీ సూపర్ వైజర్ వెంకటేష్, బీజేపీ సీనియర్ నాయకులు గౌలీకర్ ఆనంద్,ఓం ప్రకాష్, గోపాల్ యాదవ్, కాలనీ వాసులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపిస్టులు డాక్టర్లు కాదు - ఐఎంఏ తెలంగాణ శాఖ స్పష్టీకరణ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ఫిజియోథెరపిస్టులు "డాక్టర్ " అనే పదాన్ని తమ పేరు ముందు ఉపయోగించకూడదని భారత ప్రభుత్వ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ఆదేశాలు జారీ చేసిందని తెలంగాణ రాష్ట్ర శాఖ, అధ్యక్షులు డా. డి. ద్వారకానాథ రెడ్డి, కార్యదర్శి డా. వి. అశోక్, ఆర్థిక కార్యదర్శి డా. టి. దయాళ్ సింగ్ లు ఒక ప్రకటనలో బుధవారం స్పష్టం చేశారు.సెప్టెంబర్ 9 న విడుదల చేసిన అధికారిక ఉత్తర్వుల ప్రకారం, ఇటీవల ప్రచురించిన ఫిజియోథెరపీ పాఠ్యాంశాలలో ఫిజియోథెరపిస్టులు "డాక్టర్ " అనే పదాన్ని ఉపయోగించడం చట్టబద్ధంగా చెల్లదని రోగులను తప్పుదారి పట్టించేదిగా ఉందని పేర్కొన్నారు.గతంలో పాట్నా, బెంగుళూరు, చెన్నై న్యాయస్థానాలు తమ తీర్పులలో పదేపదే స్పష్టం చేసిన విషయాలను కూడా ఈ సందర్భంగా వివరించారు .ఫిజియోథెరపిస్టులు వైద్యులుగా శిక్షణ పొందలేదు, కాబట్టి వారు "డాక్టర్ " పదాన్ని ఉపయోగించరాదన్నారు.వారు ప్రాథమిక వైద్య సంరక్షణ అందించడానికి లేదా వ్యాధులను నిర్ధారించడానికి అధికారికంగా అర్హులు కారన్నారు.వారి పాత్ర కేవలం వైద్యుల సిఫార్సు మేరకు వైద్యుని పర్యవేక్షణలో ఫిజియోథెరపీ సంరక్షణ అందించడానికి మాత్రమే పరిమితామన్నారు.ఐ ఎం ఏ తెలంగాణ పునరుద్ఘాటిస్తున్న విషయాలు:నమోదిత ఆధునిక వైద్యం, ఆయుర్వేదం, హెూమియోపతి, మరియు యునానీ వైద్యులు మాత్రమే చట్టబద్ధంగా "డాక్టర్ ." పదాన్ని ఉపయోగించడానికి అనుమతి ఉందని తెలిపారు.ఈ నిబంధనను ఉల్లంఘిస్తే, ఇండియన్ మెడికల్ డిగ్రీస్ యాక్ట్, 1916 ప్రకారం ఇది నేరంగా పరిగణించబడుతుందని అలాగే



చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందన్నారు. ఫిజియోథెరపిస్టులు ఆరోగ్య సంరక్షణ బృందంలో ఒక ముఖ్యమైన భాగమైనప్పటికీ, వారికి "డాక్టర్ " బిరుదును ఇవ్వడం రోగులలో గందరగోళాన్ని సృష్టిస్తోందని, వారిని తప్పుదారి పట్టించి, హాని కలిగించే అవకాశం ఉందని కూడా ఆ ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందన్నారు.

భారత ప్రభుత్వ నిర్ణయాన్నిఐ ఎం ఏ తెలంగాణ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందన్నారు . ఫిజియోథెరపిస్టులందరూ ఈ ఆదేశాలను గౌరవించాలని, ప్రజలను లేదా రోగులను తప్పుదారి పట్టించకుండా, వారి విలువైన సేవలను సరిగ్గా గుర్తించే బిరుదులను ఉపయోగించాలని తాము కోరుతున్నామన్నారు. ఆరోగ్య సంరక్షణ అనేది ఒక సామూహిక కృషి, అలాగే రోగి భద్రతకు పాత్రల స్పష్టత చాలా అవసరం అని వారు వెల్లడించారు.

# పంజాబ్ వరద బాధితులకు అండగా పంజాబ్ కింగ్స్, కెట్టో, గ్లోబల్ సిక్ చారిటీ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పంజాబ్‌లో వరదల వల్ల తీవ్రంగా ప్రభావితమైన కుటుంబాలకు తక్షణ సహాయం అందించేందుకు పంజాబ్ కింగ్స్, గ్లోబల్ సిక్ చారిటీ కలసి ప్రత్యేక నిధుల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఇటీవల పంజాబ్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వరదలు అనేక కుటుంబాలను నిరాశ్రయులను చేశాయి. ఆహారం, నివాసం, ఔషధాల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ముందడుగు వేసిన పంజాబ్ కింగ్స్, గ్లోబల్ సిక్ చారిటీతో కలిసి ప్రజల సహకారాన్ని కోరుతూ ఆన్‌లైన్ నిధుల సేకరణను ప్రారంభించాయి. ఈ నిధుల సేకరణ ద్వారా ముఖ్యంగా ఆహారం, వైద్య సహాయం, తాత్కాలిక నివాసం, పునర్నిర్మాణానికి అవసరమైన వనరులు అందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.కెట్టో సీఈఓ మరియు సహ వ్యవస్థాపకుడు వరుణ్ శేఠ్ మాట్లాడుతూ "కలసికట్టుగా చూపే కరుణ అత్యంత శక్తివంతం. ఈ ప్రయత్నం కేవలం డబ్బు సేకరించడం కాదు, పంజాబ్ బాధితులకు జీవనాన్ని పునర్నిర్మించడం, గౌరవాన్ని తిరిగి ఇవ్వడం. సమాజం ఐక్యంగా నిలిచినప్పుడు పునరుద్ధరణ ఎంత బలంగా ఉంటుందో ఇది నిరూపిస్తుంది" అని పేర్కొన్నారు. నిధుల సేకరణ కార్యక్రమం కేవలం విరాళాల కోసం కాకుండా, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతి విరాళం వరద ప్రభావిత కుటుంబాలకు ప్రాణాధారంగా మారనుందని పంజాబ్ కింగ్స్, గ్లోబల్ సిక్ చారిటీ మరియు కెట్టో విజ్ఞప్తి చేశాయి.

# నిమజ్జనం ఏర్పాట్లలో జిహెచ్ఎంసి సేవలను కొనియాడిన కార్పొరేటర్ ధర్పల్లి

కార్వాన్ ఘాట్ మేజర్ న్యూస్ :ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పటేల్ ని బుధవారం ఘనంగా సన్మానించిన జీహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్న వేళ, సరూర్నగర్ మినీ ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జనం ఏర్పాట్లు సమర్థవంతంగా చేసినందుకు జీహెచ్ఎంసి అధికారులు మరియు సంబంధిత అధికారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విద్యుత్ లైటింగ్, శానిటేషన్ విభాగం ప్రత్యేక డ్రైవ్ చేస్తూ పరిశుభ్రత కాపాడినందుకు అధికారులను అభినందించారు.నిమజ్జనం ఏర్పాట్లలో పాల్గొన్న ప్రతి ఒక్క అధికారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎలక్ట్రికల్ ఈ.ఈ పూర్ణా నాయక్ , ఎల్.బి.నగర్ సర్కిల్%-%4 శానిటేషన్ ఏ ఎమ్ హెచ్ ఓ నాగేష్ నాయక్ జోనల్ కార్యాలయంలో ప్రత్యేకంగా సన్మానించారు.కార్యక్రమంలో మనోజ్, ప్రవీణ్ రెడ్డి, గణేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేయాలి

**టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీ చేయాలని టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సవాల్ విసిరారు.రహమత్ నగర్ డివిజన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ నేతల బూత్ మీటింగ్ లో కేటీఆర్ లంగాలు కాంగ్రెసోళ్లు, లంగా పనులు కాంగ్రెసోళ్లు చేస్తారని చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.వెంటనే ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కాంగ్రెస్ పార్టీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అతి తక్కువ కాలంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటికి వరకు కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిపై కేటీఆర్ పోటీ చేసి గెలిస్తే తాము లంగాలమని భావిస్తామని, లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లంగాలు అని ఒప్పుకోవాలని సూటిగా ప్రశ్నించారు.

# పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరవనిత ఐలమ్మ

- ఐలమ్మ స్ఫూర్తి యువతకు ఆదర్శనీయం
- చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో

**మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం చింతల్‌కుంట చెక్ పోస్ట్ వద్ద చాకలి ఐలమ్మ ఐక్య వేదిక అధ్యక్షులు బాతరాజు నర్సింహ్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాట స్ఫూర్తిని చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక ఐలమ్మ అంటు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాతరాజు నర్సింహ్మా, జూపల్లి అంజయ్య, చంద్రయ్య, శేఖర్, నిరంజన్, యాదగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మకు చింతల రవికుమార్ నివాళులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చెక్‌పోస్టు వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి బిఆర్‌ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చారికి విముక్తి కోసం నిజాం సర్కార్‌తో పాటు దొరలకువ్యతిరేకంగా పోరాడిన వీర వనిత ఐలమ్మ అన్నారు. ఆనాటి వీరుల పోరాట స్ఫూర్తితో కే.సిఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాదన ఉద్యమం చేపట్టి తెలంగాణను సాధించుకున్నామని గుర్తు చేశారు. ఐలమ్మ పోరాట పటిమ యువతకు ఆదర్శనీయమని ఈ సందర్బంగా చింతల రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ ఐక్య వేదిక ప్రతినిధులు బాతరాజు నర్సింహ్మా, జూపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాదాలకు నిలయంగా టీజీపీఎస్సీ

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

## - ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గ్రూప్ వన్ పరీక్షల అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, వివాదాలకు నిలయంగా ఉన్న టీజీపీఎస్సీని ప్రక్షాళన చేయాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. రజనీకాంత్,టీ. నాగరాజు, కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ లు అన్నారు భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో సుందరయ్య పార్క్ వద్ద నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్ వన్ పరీక్ష గతంలోనే టీజీపీఎస్సీ చేసిన తప్పిదాల వల్ల రెండుసార్లు ప్రిలిమ్స్ రద్దు కావడం జరిగిందన్నారు . మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష హాల్ టికెట్ల దగ్గర నుండి పరీక్ష పూర్తయి మూల్యాంకనం వరకు వరుస వివాదాలతో టీజీపీఎస్సీ కేంద్ర బిందువు అయిందన్నారు. నిరుద్యోగ యువత లక్షలాది రూపాయలు కోచింగ్ సెంటర్లలో వేచించి ప్రిపేర్ అయ్యి పరీక్షలకు హాజరవుతుంటే పారదర్శకంగా నియామకాలు చేపట్టాల్సిన టిజిపిఎస్సి దానికి బదులు వివాదాలకు సృష్టించే విధంగా వ్యవహరిస్తూ రాష్ట్రంలోని నిరుద్యోగులు జీవితాలతో చెలగాటమాడుతుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా టీజీపీఎస్సీని యుపిఎస్సి తరహాలో తీర్చిదిద్దుతామని చెప్పి ప్రగల్బాలు పలికి వరుస తప్పిదాలతో పారదర్శకంగా నియామకాలు చేపట్టకుండా లక్షలాదిమంది నిరుద్యోగ యువత ను మోసం చేస్తుందన్నారు. పరీక్ష నిర్వహించినప్పటి నుండి అనేకమైన అనుమానాలకు తావిచ్చిన టీజీపీఎస్సీపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష నిర్వహించలేదు. పరీక్ష పత్రాలని నిపుణులైన ప్రొఫెసర్లతో మూల్యాంకనం చేయించాలని, తెలుగు మీడియం పేపర్లను తెలుగు మీడియం వారితోనే చేయించాలని ఇంగ్లీష్ మీడియం పేపర్లను ఇంగ్లీష్ మీడియం సంబంధించిన నిపుణులతో మూల్యాంకనం చేయించాలని నిబంధనలు ఉన్న నిబంధనలను పాతరేస్తూ టీజీపీఎస్సీ వ్యవహరించిందన్నారు. గ్రూప్ వన్ పరీక్షల్లో అవకతవకలపై ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, సబ్జెక్ట్ నిపుణులతోనే జవాబు పత్రాల మూల్యాంకనం చేపట్టాలని గ్రూప్ వన్ పోస్టుల భర్తీకి అడ్డంకులు లేకుండా పారదర్శకంగా నియామకాలు చేపట్టే విధంగా మళ్లీ పరీక్షను నిర్వహించాలని, టీజీపీఎస్సిని ప్రక్షాళన చేసి టీజీపీఎస్సీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్రంలో అత్యున్నత స్థాయి కమిషన్ గా ఉన్న టీజీపీఎస్సీ పై నమ్మకం ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరు ద్యోగ యువతకు న్యాయం జరిగేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు డి కిరణ్ కే.అశోక్ రెడ్డి, ఎండి జావీద్, శంకర్,మమత ప్రశాంత్,రమేష్,రాజయ్య విజయ్ కుమార్, లెనిన్, స్టాలిన్ నాగేందర్, శంకర్, సహన తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మహిళలు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

## బీజేపీ నూతన జీఎస్ డాక్టర్ గౌతమ్‌రావుకు సన్మానం

### శుభాకాంక్షలు తెలిపిన జూబ్లీహిల్స్ నేత కిలారి మనోహర్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిన డాక్టర్ గౌతమ్‌రావును బుధవారం పలువు రు పార్టీ నేతలు అభినందించారు. ఈ మేరకు డాక్టర్ గౌతమ్‌రావు పార్టీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ సీనియర్ నేత, జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో పార్టీ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్‌రెడ్డి, పార్టీ నాయకులు రవికుమార్ తదితరులున్నారు.

## సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,సినీనటి మృణాల్ ఠాకూర్





మియాపూర్,మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ గ్రూప్ తమ 41 వ షాపింగ్ మాల్?ను మియాపూర్ రోడ్ లో బుధవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రముఖ సినీ తార మృణాల్ ఠాకూర్ ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీఎంఆర్ చైర్మన్ మావూరి వెంకటరమణలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మియాపూర్ లో సీఎంఆర్ ప్రారంభించుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. సీఎంఆర్ ఫౌండర్ %ఓ% చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ 41వ సీఎంఆర్ షోరూమును మియాపూర్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్ని రకాల వేడుకలకు సీఎంఆర్ తగు విధంగా, అన్ని మోడల్స్ కుటుంబ మంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించడం సీఎంఆర్ ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై వేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సి.ఎం.ఆర్. అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,నాయకులు మాధవరం జగదీశ్వర్ రావు, మాధవరం రామారావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,గంగాధర్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: టిఎన్‌జిఓ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం యూనియన్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ, ముఖ్య అతిథిగా విచ్చేసి,చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చారిత్రక పాత్రను పోషించి, నిజాం పాలనలోని అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి చాకలి ఐలమ్మను శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి విక్రమ్‌కుమార్,కె.శ్రీనివాస్,జిల్లా నేతలు జె. బాల్‌రాజ్,కె.ఆర్. రాజ్‌కుమార్,ఎం.ఏ.ముజీబ్, ముఖీమ్ ఖురేషి, వైదిక్, శ్రీధర్, తూంకుంట రాజు,సయ్యద్ కుతుబుద్దీన్ నయీమ్,రాజ్‌కుమార్,సత్యనారాయణ,ముస్తఫా,వహీద్, సోఫియాన్ ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రమేష్ మంజల్కర్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆఖిల భారత వడ్డెర సంక్షేమ సం ఘం నూతన అధ్యక్షులుగా రమేష్ మంజల్కర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని వారి నివాసం వద్ద కలిశారు. కూన శ్రీశైలం గౌడ్ రమేష్ మంజల్కర్ ను శాలు వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెర సంక్షేమ సంఘానికి నిరంతరం పనిచేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని కోరారు. వడ్డెర సంక్షేమ సంఘం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంజ శ్రీనివాస్, పెద్ద తిమ్మయ్య, డాన్ శీను, గోపాల్, హనుమయ్య, వడ్డే సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం ఎల్.బి నగర్ చింతలకుంటలో చౌరస్తాలోని ఆమె విగ్రహానికి తెలంగాణ బీజేపీ ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డితో కలిసి జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ ముందున్నారని గుర్తుకు చేశారు. అనంతరం బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నూతన బాధ్యతలు చేపట్టిన మాజీ ఎంపీ బోర నర్సయ్య గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణలపై ప్రత్యేక దృష్టిని సారించాలి-సుప్రీంకోర్టు రోడ్ సేఫ్ట కమిటీ చైర్మన్ అభయ్ మనోహర్ సప్రే






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణలో రోడ్డు ప్రమాదాల నివారణలపై ప్రత్యేక దృష్టిని సారించాలని సుప్రీంకోర్టు రోడ్ సేఫ్ట కమిటీ చైర్మన్ అభయ్ మనోహర్ సుప్రే అన్నారు. సుప్రీంకోర్టు రోడ్ సేఫ్ట కమిటీ చైర్మన్ అభయ్ మనోహర్ సప్రే బుధవారం హైదరాబాద్ బంజారహిల్స్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులతో రోడ్ సేఫ్టపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు,మరణాల పెరుగుదలను అరికట్టేందుకు ఏర్పాటైన కమిటీ, రోడ్డు భద్రతా చట్టాల అమలుపై పర్యవేక్షణ చేస్తూ,రాష్ట్ర విధానాలను సమీక్షించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల సామాజీక,ఆర్థిక ప్రభావం నేపథ్యంలో సుప్రీంకోర్టు జోక్యంతో కమిటీ ఏర్పాటు అయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా రోజుకు 500 మంది ,గంటకు 25 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని,గణాంకాలను ప్రస్తావిస్తూ, ప్రమాదాలు దేవుడి చిత్తం కాదు,అవి నివారించగలిగేవి, తప్పించుకోగలిగేవి అని అయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన చర్యలను వివరించారు. హోమ్ సెక్రెటరి రవి గుప్తా తెలంగాణ రోడ్డు భద్రతపట్ల తీసకుంటున్న చర్యలను వివరించారు. డి.జి.పి. డా. జితేందర్ ప్రసంగిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వాడకాన్ని వివరించారు. ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ సురేంద్ర మోహన్ మాట్లాడుతూ వాహనాల రిజిస్ట్రేషన్లు,ప్రమాదాలు,మరణాలు,గాయాలు తదితర వివరాలను సంవత్సరం వారిగా వివరించారు. ప్రిన్సిపల్ సెక్రెటరి యోగితా రాణా ప్రసంగిస్తూ పాఠశాలలో రోడ్డు భద్రతా పాఠ్యాంశాలను చేర్చుతున్నట్లు తెలిపారు. హెచ్.ఎం.డి.ఏ. కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డులో భద్రతా చర్యలను వివరించారు. బల్దియాకమీషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల తొలగింప.ఉ, సైన్ బోర్డుల ఏర్పాటువంటి ఇంజినీరింగ్ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు జనవరి,2025లో రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి,ఇతర మంత్రుల భాగస్వామ్యంతో జిల్లాలోని రోడ్డు భద్రతా మాసంను నిర్వహించిన విషయం గురించి, ప్రత్యేకంగా చైర్మన్‌కు వివరించారు. ర్యాలీలు, క్లబ్‌లు,బైక్ ర్యాలీలు, రోడ్డు భద్రతా క్లబ్‌లు, ట్రాఫిక్ ట్రైనింగ్ పార్కులు, రంగోలి, క్విజ పోటీలు, ప్రతిజ్ఞలు,వ్యాసరచన పోటీలు వంటి కార్యక్రమాలకు విద్యార్థులు,స్వచ్ఛంధ సంస్థలు, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టామని వారు వివరించారు. తెలంగాణ దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 8వ స్థానంలో ఉందని, మరణాల్లో 10వ స్థాన దక్కిందని సంబంధిత అధికారులు తెలిపారు. హెల్మెట్,సీటు బెల్ట్ వాడకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం,మొబైల్ వాడకం,అధిక వేగం ప్రధాన కారణంగా నిలుస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రెటరి వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రెటరి ఇలంబర్తి, టిజిఎస్‌ఆర్టీసి ఎం.డి. వి.సి. సజ్జనార్,హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ డా. సంగీత,రైల్వే అండ్ భద్రత ఐ.జి. రమేష్ నాయుడు, జాయింట్ కమీషనర్ ట్రాఫిక్ డి. జోయల్ డేవీస్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఆర్.అండ్ బి. పంచాయితీరాజ్ ఇంజినీరింగ్ చీఫ్‌లు,నేషనల్ హైవేస్ అధారిటీ ఆఫ్ ఇండియా సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వంతో వ్యవహరించిన సి.ఏ.ఆర్. కానిస్టేబుల్‌ను ప్రశంసించిన హెచ్.ఆర్.సి. చైర్‌పర్సన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ మానవ హక్కుల కమీషన్ చైర్‌పర్సన్ గౌరవనీయులు డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్‌గారు గత వారం నగరంలో కురిసిన భారీ వర్షాల సమయంలో ఓ యువతిని రక్షించి, సురక్షితంగా ఇంటికి చేరిన హైదరాబాద్ సిటీ ఆర్మ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ వర్మను ప్రత్యేకంగా అభినందించి, అభినందన పత్రంను అందజేశారు. గత నెల 7వ తేదిన సాయంత్రం హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా బంజారహిల్స్ రహదారులు నడుము లోతు వరదనీటితో మునిగిపోయాయి. ఈ పరిస్థితుల్లో గౌరవ చైర్‌పర్సన్ భద్రతా బృందంలో పైలట్ - కమ్-ఏస్కార్ట్ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ వర్మ రోడ్ నెం.3వద్ద బస్టాప్‌వద్ద ఓంటరిగా నిలబడి భయాందోళనలకు లోనైన 22 ఏళ్ళ యువతి నైనికను గమనించారు. అస్ట్రేలియాలో ఎం.బి.ఏ. చదువుకుంటూ రామంతపూర్‌లో కుటుంబ సభ్యులను కలుసుకోడానికి వచ్చిన నైనిక, తన అన్న వదిలి వెళ్ళిన తర్వాత పెరుగుతున్న వరదల్లో చిక్కుకుపోయింది.వైపు వరదనీటి భయం.... మరోవైపు మొబైల్ ఫోన్ పనిచేయకపోవడంతో తల్లిదండ్రులను సంప్రదించలేని పరిస్థితి నెలకుంది. ఈ సమయంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ వర్మ నడుము లోతు నీటిలోకి వెళ్ళి, ఆమెకు తన జెర్కిన్ ఇవ్వడంతోపాటు తగిన గుండె ధైర్యంచెప్పి, ఆమె కుటుంబ సభ్యులకు తగిన సమాచారం అందించారు. ప్రయాణ సౌకర్యాలు లభించపోవడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన స్వయంగా నైనికనున భారీ వర్షంలోనే రహదారులను దాటుతూ వనస్థలిపురంలోని ఆమె ఇంటికి క్షేమంగా తీసుకెళ్ళి రాత్రి ఆలస్యంగా తల్లి,చెల్లెలు వద్దకు క్షేమంగా చేర్చారు. ఈ వార్త పత్రికల్లో,సామాజీక మాధ్యమాల్లో తీవ్ర సంచలనం సృషించడంతో, కమీషన్ గౌరవ చైర్ పర్సన్ డా. జస్టీస షమీమ్ అఖ్తర్ ప్రత్యేకగా హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ వర్మ అందించిన సేవను విధి,నిర్వహణకు మించి,మానవత్వాన్ని చాటిందంటూ ప్రత్యేకంగా అభినందించారు.

# విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో మహిళా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఉస్మానియా యూనివర్సిటీ అంతర్ కళాశాల మహిళా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025, బాచుపల్లిలోని విజ్ఞాన జ్యోతి ఇన్సిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆధ్వర్యంలో విఎన్ఆర్విజెవిటి కొడే వెంకటాద్రి చౌదరి క్రీడా సముదాయంలో బుధవారం ఉత్కంఠభరితంగా ఫైనల్ మ్యాచ్ విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్ కు విఎన్ఆర్విజిఐఈటీ ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీరామ, ప్రొఫెసర్ లు దీపా. డా. ఎన్ అరుణ. డా. రమలు పాల్గొన్నారు. మొత్తం 13 కాలేజీలు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి రోజు ఉత్సాహభరితమైన లీగ్ మ్యాచ్లు జరిగి, రెండో రోజు ఉత్కంఠభరితమైన సెమీ ఫైనల్స్ తరువాత, చివరి పోటీలో సెయింట్‌అన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్, భవన్ వివేకానంద కాలేజీని ఓడించి విజేతగా నిలిచింది. విల్లామేరి, సెయింట్‌అన్స్ డిగ్రీ అండ్ పిజీ కాలేజ్ ఫర్ ఉమెన్ సెమీ ఫైనలిస్టులుగా నిలిచాయి. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. మహిళా క్రీడాకారిణుల ప్రతిభను వెలుగులోనికి తీసుకురావడానికి ఇది ఒక గర్వించదగిన వేదిక అని నిర్వాహకులు అన్నారు.




# చాకలి ఐలమ్మకు ఘన నివాళి

హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం నాగోల్ లో ఆమె విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా పూలమాల వ్యక్తి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.




# మెర్క్యురీ కొత్త ఎలక్ట్రిక్ గూడ్స్ క్యారియర్ 'ముషాక్ ఈవీ'



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో ప్రముఖ సంస్థ అయిన మెర్క్యురీ ఈవీ టెక్ లిమిటెడ్ సరికొత్త బ్యాటరీతో నడిచే 4వాట్స్ గూడ్స్ క్యారియర్, ఎన్1 ముషాక్ ఈవీ తయారీకి ఆమోదం పొందినట్లు ప్రకటించింది. ఈ విషయమై సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ వాహనం పూర్తిగా భారతదేశంలోనే తయారు చేశారన్నారు. వాహనం బాడీ అన్‌బ్రేకబుల్‌గా ఉంటుందన్నారు. మన్నిక,భద్రతకు హామీ ఇస్తుందన్నారు. వాహన కొనుగోలుకు ప్రభుత్వ సబ్సిడీలకు అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా భారత్, కొరియా మధ్య ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, లిథియం-అయాన్ బ్యాటరీల సాంకేతిక బదిలీకి సంబంధించిన సమావేశం కూడా సంస్థ నిర్వహించిందన్నారు. కంపెనీ తరపున కొత్త ఎలక్ట్రిక్ వాహన షోరూమ్‌ను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ షోరూమ్ మేక్ ఇన్ ఇండియా,సరసమైన ఎలక్ట్రిక్ వాహనాలకు కొత్త గమ్యస్థానంగా మారుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు,త్రిచక్ర ప్రయాణీకుల వాహనాలు, లోడర్లు,రిక్షాలు,ఎలక్ట్రిక్ టెంపోల వంటి వాహనాలు ఇక్కడ లభిస్తాయన్నారు. క్లీన్ ఎనర్జీ వైపు మార్కెట్‌ను ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సర్వీస్ సెంటర్లు,ఛార్జింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోందన్నారు. అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి కేంద్రంతో,మెర్క్యురీ ఈవీ టెక్ కొత్త, వినూత్నమైన,సరసమైన,శక్తివంతమైన ఎలక్ట్రిక్ వాహనాలు,వాటి విడి భాగాలను మార్కెట్‌లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుందని ప్రకటించారు.

# నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్‌ను కల్సి శుభకాంక్షలు తెలిపిన నగర పోలీస అధికారుల సంఘం అధ్యక్షులు నల్లా శంకర్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పోలీసు అధికారుల సంఘం,సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ సోసైటీ తరపున బుధవారం నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్‌ను ప్రత్యేకంగా సోసైటీ ప్రతినిధులుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఇటీవల నగరంలో గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిన సందర్భంగా ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌నుకల్సి శుభకాంక్షలు తెలిపారు. శుభకాంక్షలు తెలిపిన వారిలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నల్లా శంకర్‌రెడ్డి,సభ్యులు శ్రీశైలం,ఆసిఫ్‌ఖాన్, విక్టర్,నవీన్‌కుమార్,రత్నకుమారి,కేశవ్,లక్ష్మణ్,అప్పల సూరి, శాంతి తదితరులు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌నుకల్సి ధన్యవాదాలు

# గచ్చిబౌలిలో సంప్రద రెస్టారెంట్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ ఇందిరా నగర్ మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన సంప్రద రెస్టారెంట్ ను బుధవారం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. యాజమానులు భరత్ కుమార్ రెడ్డి, దయాకర్ బాబు లకు శుభాకాంక్షలు తెలియజేసి వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ రెస్టారెంట్ అంచెలంచెలుగా ఎదిగి మరిన్ని బ్రాంచ్ లను ప్రారంభించుకోవాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, గోపాల్ యాదవ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బైబిట్ భారత వినియోగదారుల కోసం పూర్తి యాక్సెస్ పునరుద్ధరణ

## నియంత్రణ అనుగుణత, క్రిప్టో చేరికకు నిబద్ధతను బలోపేతం చేస్తుంది




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : బైబిట్ వ్యాపార పరిమాణం ప్రకారం ప్రపంచంలో రెండవ అతిపెద్ద క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజ్, భారతదేశంలో వినియోగదారుల కోసం యాప్ స్టోర్, గూగుల్ ప్లేలో వివిధ యాప్‌కు పూర్తి ప్రవేశాన్ని తిరిగి ప్రారంభించింది, ఇది భారత మార్కెట్‌లో దాని దీర్ఘకాలిక నిబద్ధత కోసం ఒక కీలకమైన మెడల్గా మారింది. మూడ్, బాయ్బిట్ వెబ్‌సైట్‌కు ప్రవేశాన్ని దశలవారీగా తిరిగి ప్రారంభించబడుతోంది. వచ్చే 3,4 రోజుల్లో పూర్తిగా అందుబాటులో ఉండొచ్చని ఆశిస్తున్నారు. ఇది నియమాజ సహకారంలో విస్తృత ప్రయత్నం తరువాత ఉంది. భారతీయ వినియోగదారుల పెరుగుతున్న సంఖ్య కోసం బాయ్బిట్ యొక్క నమ్మకం, పారదర్శకత, భద్రతకు సంబంధించిన కట్టుబాట్లను ప్రతిబింబిస్తుంది. 2025 జనవరిలో, బైబిట్ భారత ప్రభుత్వం యొక్క ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఎఫ్ఐయు - ఐఎన్‌డి వద్ద రిపోర్టింగ్ ఎంటిటీగా నమోదు అయింది. దీనివల్ల సంస్థ కార్యకలాపాలు ధనశుద్ధి నిరోధక చట్టం (పిఎం ఎల్ఏ)అనుగుణంగా సాగుతున్నాయి. ఈ దశలో బైబిట్ తన స్పాట్, డెరివేటివ్స్, ఆప్షన్స్, కాపీ ట్రేడింగ్ సహా పూర్తి సేవలను భారత వినియోగ దారులకు అందిస్తోంది. ఇవన్నీ బలమైన కెవైసి విధానాలు, మెరుగైన భద్రతా చర్యలతో అమలవుతున్నాయి.

ఫిబ్రవరి 25, 2025 న మొదటిగా అనుమతించిన వినియోగదారులకు ట్రేడింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కానీ పూర్తి స్థాయి వెబ్‌సైట్, యాప్ సేవలు మాత్రం ప్రభుత్వ అధికారులతో విస్తృతంగా చర్చించిన అనంతరం ఇప్పుడు పూర్తిగా ప్రారంభించబడ్డాయి. ఈ ప్రకటనపై బైబిట్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ బెన్ జో మాట్లాడుతూ"భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా ఎదుగుతున్న డిజిటల్ ఆస్తుల మార్కెట్లలో ఒకటి. మేము మళ్లీ కార్యకలాపాలు ప్రారంభించడంపై ఉత్సాహంగా ఉన్నాము. భారత వినియోగదారులకు సురక్షితమైన, పారదర్శకమైన, ప్రీమియం క్రిప్టో అనుభవాన్ని అందించడంలో మేము అంకితభావంతో ఉన్నాము. ఇది తిరిగొచ్చిన ప్రారంభం కాదు బైబిట్ భారతదేశంలో కొత్త అధ్యాయం."బైబిట్ ఇండియా కంట్రీ మేనేజర్ వికాస్ గుప్తా మాట్లాడుతూ ఇది బైబిట్ ఇండియాకు ఒక మైలురాయి ఘట్టం. భారత వినియోగదారులకు సమర్థవంత మైన, నియంత్రణకు అనుగుణమైన ట్రేడింగ్ అనుభవాన్ని అందించగలగడం పట్ల మేము ఎంతో ఉత్సాహంగా ఉన్నాము. మేము కేవలం ట్రేడింగ్‌కి మాత్రమే పరిమితం కాలేదు భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రిప్టో ఎకోసిస్టమ్‌ను నిర్మించడంలో మేము నిబద్ధులం. దీని కోసం మేము ప్రజా విద్య, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలపై దృష్టి పెడతాము. తన విస్తృతమైన దృఢత్వంలోని భాగంగా, బైబిట్ భారత్ బ్లాక్‌చైన్ టూర్ 2025కు శీర్షిక స్పాన్సర్‌గా మారింది, ఇది జూన్ 28న హైదరాబాద్‌లో ప్రారంభమైంది. తదుపరి స్థలం మేటామార్ఫోసిస్ భారత్ బ్లాక్‌చైన్ టూర్, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27-28లో జరుగుతుంది. మరింతగా తన ఉన్నతిని బలోపేతం చేసేందుకు, బైబిట్ ప్రపంచ వాణిజ్య సిరీస్ ( డబ్ల్యూఎస్‌ఓటి 2025ను కూడా ప్రారంభించింది, ఇది కొత్త వినియోగదారులకు స్వాగత బోనస్‌లను అందించే అనేక ప్రచారాలను అందించడంతో పాటు, కార్లు, ఐఫోన్‌లు, మరిన్ని సహితమైన ఆకర్షణీయ బహుమతులను అందిస్తుంది.

# జర్నలిస్టు రఘును పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కేశంపేట సాక్షి జర్నలిస్టు రఘును బుధవారం ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన రఘు ఎడమ చేయికి షాద్‌నగర్ బుగ్గారెడ్డి ఆసుపత్రిల్లో వైద్యులు సర్జరీ నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. బయట తిరిగే సమయాల్లో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రఘుకు మెరుగైన వైద్యం అందజేయాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట బీఆర్ఎస్ నాయకులు తాంద్ర విష్ణువర్ధన్‌రెడ్డి, రాంచందర్‌నాయక్, భూపాల్‌రెడ్డి, దినేష్‌సాగర్, వెంకట్‌లు పాల్గొన్నారు.



రఘుకు అండగా ఉంటాం- టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు రఘుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఖాజాపాష, రాఘవేందర్‌గౌడ్, రంగనాథ్‌లు అన్నారు. బుగ్గారెడ్డి ఆసుపత్రిలో రఘును వారు పరామర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘం నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం అవసరమైన సమయాల్లో ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. రఘును ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నరసింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ-జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: దున్నేవాడిదే భూమిఅని,వెట్టి చాకిరినుంచి పేదలకు విముక్తి కల్పించాలనే ధ్యేయంతో పోరాడిన వీర వనిత అని,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత చాకలి ఐలమ్మఅని,తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మఅని జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని జిల్లా కలెక్టరేట్‌లో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా డి.ఆర్.ఓ.,వెంకటాచారిలతోకల్సి అధికారులు,సిబ్బంది ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనితఅని, సామాజీక,ఆధునీక పరిణామానికి నాంది పలికిన వీర వనీత,సామాజీక స్త్రీ వీర వనిత,సామాజీకక ఆధునీక వీర వనిత,సామాజీక తొలి భూ పోరాటానికి నాంది పలికిన స్త్రీ మాతృమూర్తి,ధైర్యశాలి వీర వనితఅని పలువురు అధికారులు గుర్తుచేశారు.

# హయత్ నగర్ డిగ్రీ కాలేజ్ లో ఉపాధ్యాయ దినోత్సవం

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ప్రజా సేవకుడు, నాయకులు నక్క శ్రీనివాసు యాదవ్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు విద్యను అందించడంలో ఉపాధ్యాయుల కృషి అమోఘమని అభినందించారు. అంతకు ముందు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కాలేజీ అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్ బాబు, అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి



సనత్ నగర్,మేజర్ న్యూస్:సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ వద్ద ఒక గుర్తుతెలియని వ్యక్తి మరణించారు. ఎస్ఐ హరీశ్ తెలిపిన వివరాల ప్రకారం మృతుని వివరాలు తెలియరాలేదు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించినప్పటికీ ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఆ వ్యక్తి చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, సరైన సమయంలో ఆహారం తీసుకోకపోవడం వల్ల మరణించినట్లు అంచనా వేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించామన్నారు. మృతుని గురించి సమాచారం తెలిస్తే సనత్ నగర్ పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చిరస్మరణీయులు సియస్ రావు

## ఘనంగా సినీ దర్శకుడు సియస్ రావు శతజయంతి ఉత్సవాలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 10 : లవకుశ, ఏకవీర, శాంతి నివాసం లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలకు దర్శకత్వం వహించి తెలుగు సినిమా చరిత్రలో రికార్డు సృష్టించిన గొప్ప దర్శకులు సి. యస్.రావు అని ప్రముఖ నటి వై. విజయ అన్నారు. 70 సినిమాలకు దర్శకత్వం వహించి లవకుశ, దేశమంటే మట్టి కాదోయ్ మనుషులోయ్ చిత్రాలకు జాతీయ పురస్కారాలను యాభై ఏళ్ల క్రితమే అందుకున్న ఘనత సి.యస్.రావుదని, ఆయన చిరస్మరణీయులు అని కొనియాడారు. బుధవారం ఆదర్శనగర్ బిర్లా ప్లానెటోరియం భాస్కర ఆడిటోరియంలో నృత్య గాన లయ ట్రస్ట్, (చెన్నై), రోటరీ సంప్రదాయ (హైదరాబాద్) సంయుక్త ఆధ్వర్యంలో అలనాటి నటుడు దర్శకుడు సి. యస్.రావు శత జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై.విజయ మాట్లాడుతూ.. కాకినాడకు చెందిన సి.యస్.రావు తన 12వ యేట తన తండ్రి సి.పుల్లయ్య దర్శకత్వంలో 1936లో అనసూయ చిత్రం ద్వారా బాల నటుడుగా సినీ రంగ ప్రవేశం చేశారని, వారి సతీమణి ప్రముఖ సినీ నటి, ప్రఖ్యాత నర్తకీమణి రాజసులోచన అని వివరించారు. దర్శకుడుగా అనేక ఆణిముత్యాల్లాంటి సినిమాలు తీసారని ఆమె గుర్తు చేశారు. యశోద కృష్ణలో సత్యభామగా, శ్రీకృష్ణ సత్య లో జాంబవతిగా తాను నటించినట్లు తెలిపారు. సి.యస్. సియస్ రావు కుమార్తె దేవి కృష్ణ మాట్లాడుతూ.. తన తండ్రి ఒక్క ఎన్టీఆర్ తోనే 22 సినిమాలు తీశారని, అప్పట్లో హిట్ కాంబినేషన్ గా గుర్తింపు పొందారని చెప్పారు. సి.యస్.రావు శత జయంతి ఉత్సవాలు హైదరాబాద్ లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సీనియర్ సినిమా జర్నలిస్ట్ రెంటాల జయదేవ్ ను సన్మానించుకోవడం సముచితంగా ఉందని అభినందించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు రచయిత డాక్టర్ రెంటాల జయదేవ్ ను రోటరీ వొకేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డుతో సత్కరించారు. సభకు ముందు సి.యస్.రావు జీవితం, సినిమాలకు సంబంధించిన లఘు చిత్రంతో పాటు వారి సినిమాల్లోని పాటల మెడ్లీని వీడియో రూపంలో ప్రదర్శించారు. రాజమండ్రికి చెందిన నటరత్న చంద్రమౌళి బృందం సినీ గీతాలకు నృత్యాలు చేశారు. ఈ వేడుకలో సి.యస్.రావు అల్లుడు కృష్ణ రౌతు, రొటేరియన్ జవహర్ వడ్లమాని, దర్శకుడు శివ నాగేశ్వరరావు, సంగీత దర్శకుడు నరహరి, రచయిత తులసి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రోటరీ సంప్రదాయ అధ్యక్షులు రొటేరియన్ రమణ దేవరకొండ, కార్యదర్శి రొటేరియన్ జనార్దన్ రెడ్డి సమన్వయం చేశారు.

## రాజీ మార్గమే రాజమార్గం - శామీర్‌పేట సీఐ శ్రీనాథ్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): "రాజీ మార్గమే రాజమార్గం" అని శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ పేర్కొ న్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ లలో ప్రజలు చురుకుగా పాల్గొని లబ్ధి పొందాలని బుధవారం ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సీఐ శ్రీనాథ్ మాట్లా డుతూ... "ప్రతి ఒక్కరి జీవితంలో పొరపాట్లు జరిగే అవకాశం ఉంది. తెలియక, ఆవేశంలో లేదా అనుకోకుండా జరిగే వివాదాలకు లోక్ అదాలత్ ఉత్తమ పరిష్కారం. ఇది ప్రజలకు దగ్గరగా ఉండే సులభమైన, న్యాయమైన వేదిక. ఖర్చుల్లేకుండా, త్వరితగతిన కేసులను పరిష్కరించుకునే అవకాశం ఇక్కడ ఉంటుంది" అని వివరించారు.

లోక్ అదాలత్ వల్ల సమాజంలో శాంతి, సఖ్యత నెలకొంటుందని ఆయన స్పష్టం చేశారు. "ప్రజల సమయం, డబ్బు, శ్రమ ఆదా అవుతుంది. వివాదాలకు శాంతియుత పరిష్కారం లభిస్తుంది.